Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



" చాలా సమస్యలు మౌనంతో పరిష్కారం అవుతాయి. కానీ, మనం మాటలతో ఆ అవకాశాన్ని చేజార్చుకుంటాం "

- మహాత్మా గాంధీ

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 264 | శుక్రవారం 03 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

### - వైసీపీ వాకౌట్- చర్చలో 11 పార్టీలు.. 18 మంది సభ్యులు



## బెంగాల్‌లో న్యాయాధికారుల నిర్బంధం..

### - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పశ్చిమబెంగాల్‌లో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించడం ఎన్నికలను అడ్డుకునేందుకు జరిగిన ఉద్దేశ్య పూర్వక చర్యగా సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

- మిగతా 2లో..



## అత్యంత అవినీతి సీఎం హిమంత బిస్వా శర్మ

### - లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

హైదరాబాద్- సూర్య వాస్తవం

హిమంత బిస్వా శర్మ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం పేర్కొన్నారు. బకాజన్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి రతన్ ఎంగ్తికి మద్దతుగా జరిగిన ఎన్నికల సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, హిమంత శర్మలు 'ల్యాండ్ ఎటిఎం' ఏర్పాటు చేశారని,

- మిగతా 2లో..



## పార్లమెంట్ సమావేశాలు పొడిగింపు

### - ఏప్రిల్ 16 తరువాత మళ్లీ నిర్వహణ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన చట్టాలను ఆమోదించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించింది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా

- మిగతా 2లో..

# అమరావతికి చట్టబద్ధత..

- రాజధానిలో సంబరాలు..
- ఉద్దండరాయుని పాలెంలో రైతుల సభకు సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు



అమరావతి - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించడంతో రాజధాని ప్రాంత గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని రైతులు, మహిళలు నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా పాల్గొన్నారు. 2015లో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడైతే రాజధానికి శంకుస్థాపన చేశారో, అదే ఉద్దండరాయుని పాలెంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగాల మధ్య సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇది దేశ చరిత్రలోనే

- మిగతా 2లో..



## రెండేళ్లలో ఫేజ్-1 పనులు పూర్తి చేయడమే లక్ష్యం

### - బిల్లు ఆమోదంతో రాజధానికి తొలగిన చిక్కులు మంత్రి నారా లోకేష్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

రెండేళ్లలో రాజధాని అమరావతి ఫేజ్-1 పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ బిల్లుల ఆమోదంతో

- మిగతా 2లో..

## ఏపీలో 482 మంది డాక్టర్లకు కొలువులు..

### - 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని ఆదేశం

అమరావతి - సూర్య వాస్తవం



ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 482 మంది వైద్యులకు రెగ్యులర్ ప్రాతిపదికన నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు వైద్య,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 99 రోజుల ప్రణాళిక ఒక దీక్ష

- అది ఓ ఉద్యమంలా సాగాలి
- సేవకులుగానే ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం
- అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలపాలన్నదే సంకల్పం
- మీ సంపూర్ణ సహకారం కావాలి : రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి సందేశం



హైదరాబాద్- సూర్య వాస్తవం

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల ప్రణాళిక సాధారణ కార్యక్రమం కాదు... ఒక దీక్ష అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అది ఒక ఉద్యమంలా సాగాలని ఆకాంక్షించారు. పాలకులుగా కాకుండా సేవకులుగానే తాము ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. అందుకు మీ సంపూర్ణ సహకారం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రజలకు సందేశం పంపారు. దాన్ని గ్రామ సభల్లో అధికారులు చదివి వినిపించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన సందేశంలో ఇలా.... 'ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండేండ్ల మూడు నెలలైంది. ఎన్నో ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ...గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం.

ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు...ప్రజల జీవితాల్లో స్పష్టమైన

- మిగతా 2లో..



## కేంద్ర నిధులు మోడీ కరుణ కాదు.. ప్రజల హక్కు

### - కేరళంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
### - యూడీఎఫ్ మ్యానిఫెస్టో విడుదల

హైదరాబాద్ - సూర్య వాస్తవం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే నిధులు ప్రధాని మోడీ కరుణ కాదని.. అవి ప్రజల హక్కని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అవినీతి నియంత్రణ, ఆదాయానికి గండిపెట్టే అంశాలను నియంత్రించడం, కేంద్ర పథకాల గరిష్ట వినియోగం, రాష్ట్రాలకు రావాల్సిన నిధుల సాధన అనేవి కాంగ్రెస్ ప్రాధాన్యతా అంశాలని ఆయన తెలిపారు.

- మిగతా 2లో..

# అత్యంత అవినీతి సీఎం హిమంత బిస్వా శర్మ

(మొదటిపేజీ తరువాయి)

పేదలనుండి భూమిని దోచుకుని కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 98,400 బిగాల భూమిని ముగ్గురు కార్పోరేట్లకు దోచిపెట్టారని అన్నారు. భారత్‌లోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అని, ఆయన కుటుంబం కూడా అవినీతిలో నెం.1 అని అన్నారు. వారి అవినీతికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అవినీతి ఆరోపణల కారణంగానే హిమంత ప్రధాని మోడీ నియంత్రణలో ఉన్నారని, సిండికేట్ల ద్వారా ఆయన అస్సాంలో పాలన చేస్తున్నారని అన్నారు. ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా కాంగ్రెస్ పార్టీ ఆయన మృతికి న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(ఎ)ని పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. కార్బీ ఆంగ్లాంగ్, ఆరవ షెడ్యూల్ పరిధిలోని అన్ని ప్రాంతాల పాలన గువహటి లేదా ఢిల్లీ నుండి కాకుండా స్థానిక ప్రజల చేతుల్లోనే ఉంటుందని అన్నారు.

# బెంగాల్‌లో న్యాయాధికారుల నిర్బంధం..

(మొదటిపేజీ తరువాయి)

సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించినట్లు తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో ఉన్నటువంటి రాజకీయ ధ్రువణత తాను ఎన్నడూ చూడలేదని సిజెఐ పేర్కొన్నారు. గురువారం తెల్లవారుజామున 2.00గంటల వరకు తాను మేల్కొని, వివరాలు తెలుసుకుంటున్నానని అన్నారు. సీనియర్ పోలీస్ అధికారులు, పరిపాలనా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారిపై భాద్యతాయుతమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణనివ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మాల్దా జిల్లాలోని కాలియాచక్ సమీపంలో ముగ్గురు మహిళలు సహా ఏడుగురు అధికారులను బుధవారం మధ్యాహ్నం ఓమూక చట్టుముట్టి తొమ్మిదిగంటలకు పైగా నిర్బందించిన సంగతి తెలిసిందే. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీసులు, పారామిలటరీ బృందం వారిని రక్షించింది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక అధికారులు బదిలీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.

**బెంగాల్‌లో 'జంగిల్ రాజ్' : ఇసిఐ**

న్యాయాధికారులను నిర్బంధిస్తారని ఎవరూ ఊహించలేదని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో జంగిల్ రాజ్ పాలన ఉందని మండిపడింది. ఎస్ఐఆర్ నిర్వహిస్తున్న న్యాయాధికారులకు, ప్రభుత్వ కార్యాలయాలకు రక్షణ కల్పించేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని న్యాయస్థానం ఇసిఐని ఆదేశించింది. న్యాయాధికారుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని హెచ్చరించింది. ఈ ఘటనపై సిబిఐ లేదా స్వతంత్ర దర్యాప్తుకు ఇసిఐని అనుమతించినట్లు తెలిపింది.

# పార్లమెంట్ సమావేశాలు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశిం చిన రాజ్యాంగ సవరణ బిల్లులను వేగంగా ఆమోదిం చేందుకే బడ్జెట్ సమావేశాలను పొడిగిస్తున్నట్టు కేంద్రప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో, మైనారిటీల హక్కులు ఉల్లంఘించే ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు కూడా వాటిలో ఆమోదం పొందుతుందనే బలమైన ఆందోళన వ్యక్తమవుతోంది. ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించాలన్నది కేంద్ర ప్రభుత్వ నిర్ణయం. అయితే, పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తాయి. కేరళ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపీకి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. దీని తరువాత, బిల్లును తక్షణమే ఆమోదించాలన్న తన నిర్ణయం నుంచి ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. ఎన్నికల ముందు ప్రతిపక్ష పార్టీలు అనవసరమైన అపార్థాలు సృష్టిస్తున్నాయని, ఎన్నికల తరువాత బిల్లును ఆమోదించాల్సిన పరిస్థితి వస్తుందని బీజేపీ వాదిస్తోంది.

కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సీఆర్ఏ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది.

# 99 రోజుల ప్రణాళిక ఒక దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుంచి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరూ వాడా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. 'తెలంగాణ రైజింగ్- 2047ః విజన్‌తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్, ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. ఈ 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై, దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారం కావాలి' అని ప్రజలను కోరారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**- వైసీపీ వాకౌట్**
**- చర్చలో 11 పార్టీలు.. 18 మంది సభ్యులు**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. అనంతరం ఈ బిల్లును కేంద్ర ప్రభు త్వం రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తరువాత గెజిట్ నోటి ఫికేషన్ విడుదలకానుంది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవేశపెట్టనున్నారు. అనంతరం రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసీపీ రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేసింది.

**రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు : రేణుకా చౌదరి**

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి చర్చను ప్రారంభిస్తూ ఏపీ రాజధాని బిల్లు రైతుల విజయమని అన్నారు. ఉద్యమ సమయంలో రైతులు, మహిళలను తీవ్రంగా హింసించారని, ఎంత మంది వేధించినా రైతులు నిరసనలు ఆపలేదని అన్నారు. ఏపీ రాజధానిపై 12 ఏండ్లుగా అస్పష్టత ఉందన్నారు. అస్పష్టత వల్లే పెట్టుబడులు కూడా వెనక్కి వెళ్లాయని తెలిపారు. దుగరాజపట్నం, కడప స్టీల్ ప్లాంట్‌ను ముగిసిన అధ్యాయం చేశారంటూ మండిపడ్డారు. . 'బిల్లు పెట్టడం కాదు.. సమయానికి రాజధానిని పూర్తి చేసి చూపించాలి.

జగన్ మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు ఆడుతోంది. రూ. 1.47 లక్షల కోట్ల విలువైన ఆస్తుల పంపకాలు జరగలేదు. తెలంగాణకు ఇచ్చిన హామీలు కూడా కేంద్రం నెరవేర్చలేదు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీ కూడా కేంద్రం ఇవ్వలేదు. ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో కేంద్రం చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు రెండు రాష్ట్రాలకు పరిహారం ఇవ్వాలి' అని అన్నారు. '12 ఏండ్ల తరువాత కూడా ఆస్తుల పంపకం ఇంకా పూర్తి కాలేదు. ఐదు గ్రామాలు ఏ రాష్ట్రానికి చెందకుండా పోయాయి. భౌగోళికంగా ఏపీలో ఉన్నా.. ఆ గ్రామాలు ఇంకా ఇబ్బంది పడుతున్నాయి. తెలంగాణలో ఉండాలని కోరకుంటున్న వాళ్లను ఆంధ్రాలో కలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాలు కలిసే ముందుకు సాగక తప్పదు' అని అన్నారు.తెలుగు ప్రజలందరికీ నేడు చరిత్రాత్మకమైన రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వైసీపీ ఎంపీ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై బిల్లులో లేదన్నారు. అమరావతిలో ఒక్క శాశ్వత నిర్మాణమూ జరగలేదని తెలిపారు. రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేదన్నారు. రాజ్యాంగంలో రాజధాని అంశం ఎక్కడ ఉందని ప్రశ్నించారు.ఏపీ రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. ఏపీ రీ ఆర్గనైజేషన్ చట్టాన్ని, తిరిగి ఏపీ రీ కన్‌స్ట్రక్షన్ బిల్లుగా మార్చొద్దని బీఆర్ఎస్ ఎంపీ కెఆర్ సురేశ్‌రెడ్డి హితవు పలికారు. ఏపీ, తెలంగాణలు... ఒక శరీరం, రెండు కండ్లు అనేది కేసీఆర్ సిద్ధాంతం అని అన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, నదీముల్ హక్ (టీఎంసీ), సంజయ్ సింగ్, సందీప్ కుమార్ పాఠక్ (ఆప్), బీజేపీ ఎంపీలు పాక వెంకట సత్యనారాయణ, ఆర్. కృష్ణయ్య, నిరంజన్ బిషి (బీజేపీ), సంజయ్ యాదవ్ (ఆర్జేడీ), సంజయ్ కుమార్ ఝా (జేడీయూ), బీద మస్తాన్ రావు, సానాసతీశ్ (టీడీపీ), ప్రియాంక చతుర్వేది (శివసేన), రవి చంద్ర వద్దిరాజు (బీఆర్ఎస్) తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుపై జరిగిన చర్చకు కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ సమా ధానం ఇచ్చారు. తరువాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మెన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభలో బిల్లుపై చర్చ సందర్భంలో మంత్రి నారా లోకేశ్ విజిటర్స్ గ్యాలరీ నుంచి వీక్షించారు.

# అమరావతికి చట్టబద్ధత..

(మొదటిపేజీ తరువాయి)

సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని, ప్రజాస్వామ్య గొప్పదనాన్ని, ప్రజా సంకల్పాన్ని చాటి చెప్పిందని అభివర్ణించారు. "అమరావతి చరిత్ర శాశ్వతం, అందులో రైతులు చేసిన త్యాగం శాశ్వతం. అనేక కుట్రలను ఎదుర్కొని ప్రజా రాజధానిని సాధించుకున్నాం. ఇది ప్రజల విజయం" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ బిల్లుకు సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్క వైసీపీ మినహా అందరూ అమరావతికి అండగా నిలిచారని గుర్తుచేశారు.

**అమరావతిని శ్మశానం అన్న వాళ్లు అడ్రస్ లేకుండా పోయారు: చంద్రబాబు**

గత ప్రభుత్వ తీరుపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అమరావతిని శ్మశానం అన్నారు, కానీ ఇవాళ పార్లమెంటులో దానికి తిరుగులేని శాసనం చేశాం. రాజధానితో మూడు ముక్కలాట ఆడిన వాళ్లు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని విమర్శించారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇస్తే, ప్రజా వేదికను కూల్చి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇంత జరిగినా వైసీపీకి బుద్ధి రాలేదని, పార్లమెంటులో బిల్లుపై చర్చ జరుగుతుంటే వారి ఎంపీలు వాకౌట్ చేశారని, ప్రజలు ఆ పార్టీని బ్లాక్ అవుట్ చేయాలని పిలుపునిచ్చారు. వారి 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదన అర్థం కాలేదని, వైసీపీవన్నీ బుద్ధిలేని వ్యాఖ్యలని, దుర్మార్గపు ఆలోచనలని దుయ్యబట్టారు.

**ఇది ప్రజా విజయం, రైతుల త్యాగం శాశ్వతం**

రాజధాని కోసం రైతులు, మహిళలు 1631 రోజుల పాటు చేసిన వీరోచిత పోరాటాన్ని చంద్రబాబు స్మరించుకున్నారు. నాడు ఉద్యమ శిబిరాలకు తాను సతీసమేతంగా వచ్చానని, రైతుల కష్టాలు చూసి తన భార్య భువనేశ్వరి చలించిపోయి తన చేతి గాజులను విరాళంగా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. పవన్ కల్యాణ్ ముళ్ల కంచెలు దాటుకుని వచ్చి మద్దతు తెలిపారని, తాను స్వయంగా జోలె పట్టి విరాళాలు సేకరించానని చెప్పారు. శంకుస్థాపన ప్రదేశంలో చంద్రబాబు దంపతుల ప్రత్యేక పూజలు.. సాష్టాంగ ప్రణామం

రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా హామీ ఇచ్చారు. "అమరావతి ఇక అన్‌స్టాపబుల్. ఇది అద్వితీయం, అజేయం, అజరామరం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు దంపతులు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. పవిత్ర మట్టి, జలాలు ఉన్న వేదిక వద్ద సాష్టాంగ ప్రణామం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి దీప హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం రాజధాని చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది.

# కేంద్ర నిధులు మోడీ కరుణ కాదు.. ప్రజల హక్కు

(మొదటిపేజీ తరువాయి)

కేరళం శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గురువారం అక్కడి కొచ్చిలో యూడీఎఫ్ మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేరళంలో యూడీఎఫ్ గ్యారంటీలు అమలు సాధ్యమా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని.. దానికి సమాధానం తెలంగాణ రాష్ట్రమేనని చెప్పారు. తమ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి క్యాబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ వృద్ధిరేటు 10.8 శాతంగా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని తాము నిరూపించామని వివరించారు.

**క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు : సీఎం ఎ.రేవంత్ రెడ్డి**

రాష్ట్రంలోని క్రైస్తవులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు త్యాగం, ధైర్యం సీఎం గుర్తు చేసుకున్నారు. యేసుప్రభు ప్రేమ, కప కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని అభిలషించారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రపంచానికి ప్రేమ తత్వం బోధించిన దయామయుడు, సిలువపై యేసుక్రీస్తు త్యాగం మహోన్నతమైనదని 'గుడ్ ఫ్రైడే' సందేశం సందర్భంగా సీఎం వెల్లడించారు. యేసు క్రీస్తు త్యాగాలకు జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర, సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# రెండేళ్లలో ఫేజ్-1 పనులు పూర్తి చేయడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

రాజధానికి చిక్కులన్నీ తొలగిపోయాయని ఆయన వ్యాఖ్యా నించారు. అమరావతికి చట్టబద్ధత వచ్చిం దన్నారు. ఈ సమయంలో అమరావతికి దీప హారతులు ఇద్దామని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అమరావతిలో రూ.50 వేల కోట్ల పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, కేంద్రం నుంచి ఇప్పటికే రూ.18 వేల కోట్ల సాయం అందిందని తెలిపారు. ఎస్ఆర్ఎమ్, క్వాంటం కంప్యూటింగ్, డేటా సెంటర్ ప్రాజెక్టులు, విద్య, ఐటీ, పరిశ్రమల కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చెప్పారు. మూడు ఆర్థిక ప్రాంతాలుగా, ప్రపంచస్థాయి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందన్నారు. రాజధానిగా అమరావతిని సిఎం చంద్రబాబు నాయుడు 2014లో ఎంపిక చేశారని, జగన్ సహా ఆనాడు అందరూ మద్దతు తెలిపారని పేర్కొన్నారు. రాజధాని మార్చబోమన్న జగన్ మాటలు నమ్మి.. 2019లో వైసిపిని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చడంతో రైతులు వేదనకు గురయ్యారని విమర్శించారు. రైతులకు సంకెళ్లు వేశారని, అక్రమ కేసులు పెట్టి వేధించారని అన్నారు. గర్భిణిని కడుపులో తన్నారని, మహిళలను వేధించారని పేర్కొన్నారు. 1631 రోజుల పాటు అమరావతి రైతులు ఉద్యమం చేశారని, రాజధాని ప్రాంతంలో ఐదేళ్లపాటు 144 సెక్షన్ కొనసాగిందన్నారు.

రాజధానిపై వైసిపి మూడు ముక్కలాట ఆడిందని, వైసిపి మూడు రాజధానులను ఏపి ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. 2024లో అమరావతే ఏకైక రాజధాని అంటూ ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి వైసిపి మినహా దేశమంతా అండగా నిలిచిందన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీలో 482 మంది డాక్టర్లకు కొలువులు..

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిన్న ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉత్తర్వులు అందుకున్న వారు 15 రోజుల్లోగా తమకు కేటాయించిన విధుల్లో చేరాలని ఆయన సూచించారు. గత ఏడాది విడుదల చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఈ నియామకాలు జరిగాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల వంటి మొత్తం 636 ఖాళీల భర్తీకి ఈ ప్రక్రియను చేపట్టారు. ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా, పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగులు కేటాయించడం గమనార్హం. ఈ పోస్టుల కోసం దాదాపు 5,000 మంది ఎంబీబీఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, రిజర్వేషన్ నిబంధనలను అనుసరించి తుది జాబితాను సిద్ధం చేశారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో 611 పోస్టులకు గాను 482 మంది అభ్యర్థులు తమ ఐచ్ఛికాలను (వెబ్ ఆప్షన్లు) ఎంచుకున్నారు. వారికి తక్షణమే నియామక ఉత్తర్వులను జారీ చేశారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (డీపీహెచ్) వెల్లడించిన వివరాల ప్రకారం, అత్యధికంగా కడప జిల్లాకు 52 మంది వైద్యులను కేటాయించారు. ఆ తర్వాతి స్థానాల్లో అనంతపురం (34), శ్రీకాకుళం (31), కాకినాడ (29), కర్నూలు (27) జిల్లాలు ఉన్నాయి. స్పోర్ట్స్ మరియు మాజీ సైనికోద్యోగుల కోటా కింద మిగిలి ఉన్న మరో 19 పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# సంపాదకీయం

## ఆమె ఆస్తి ? ఆమె ఇష్టం



ఆధునిక సమాజంలో మహిళా సాధికారతకు అసలైన అర్థం ఆమె ఆర్థిక స్వాతంత్ర్యం. భారతీయ సమాజంలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల ఆర్థిక ప్రయాణం కూడా. నేటి ఆధునిక కాలంలో చాలా వరకు భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తున్నారు. ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి ఆస్తులు కొంటున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బంధం విడాకుల వరకు వెళ్తే.. మరి వారు ఇద్దరూ కలిసి కొనుగోలు చేసిన ఆస్తి ఎవరిది? అనే ప్రశ్న వివాదంగా మారుతోంది. ఇటీవల '1 ఫైనాన్స్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, విడాకులు తీసుకున్న వారిలో 67 శాతం మంది తాము విడిపోకముందే తీవ్రమైన ఆర్థిక విభేదాలు ఎదుర్కొన్నట్లు తేలింది. అంతేకాకుండా, 43 శాతం కేసుల్లో విడాకులకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో వైవాహిక ఆస్తుల యాజమాన్యంపై చట్టం ఏం చెబుతోంది? ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పు ప్రాధాన్యత ఏమిటి? అనే అంశాలను చూద్దాం. టైటిల్ డీడ్ వర్సెస్ కంట్రిబ్యూషన్: చట్టం ఏం చెబుతోంది? 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం, ఆస్తి ఎవరి పేరు మీద ఉంటే వారే యజమాని అనేది ప్రాథమిక సూత్రం. కేవలం పెళ్లి చేసుకున్నంత మాత్రాన భర్త ఆస్తిలో భార్యకు లేదా భార్య ఆస్తిలో భర్తకు సగం వాటా దానంతటఅదే రాదు. ఇటీవల అమిష్ అగర్వాలా కేసులో తెలంగాణ హైకోర్టు ఒక స్పష్టమైన తీర్పునిచ్చింది. భర్త పేరు మీద ఉన్న నివాస ఆస్తిలో తనకూ వాటా కావాలని భార్య కోరగా కోర్టు దాన్ని తోసిపుచ్చింది. 'వివాహం జరిగినంత మాత్రాన స్థిరాస్తిపై ఉమ్మడి యాజమాన్యం ఏర్పడదు' అని కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి కొనుగోలులో తమ ఆర్థిక భాగస్వామ్యం ఉందనడానికి బ్యాంకు స్టేట్‌మెంట్లు వంటి పక్కా ఆధారాలు చూపాలని న్యాయస్థానం పేర్కొంది. వినీతా సక్సేనా కేసు మినహాయింపు. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో దీనిపై విభిన్నంగా స్పందించింది. వినీతా సక్సేనా వర్సెస్ పంకజ్ పండిట్ (2006) కేసులో ఆస్తి భర్త పేరు మీద ఉన్నప్పటికీ భార్యకు అనుకూలంగా తీర్పు వచ్చింది. గృహిణిగా ఆమె అందించిన సేవలు, ఇంటి నిర్వహణలో ఆమె పడిన శ్రమను 'పరోక్ష సహకారం'గా గుర్తించి హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 27 కింద ఆమెకు హక్కు కల్పించింది. నేటికీ చాలామందిలో ఆస్తి విషయంలో కొన్ని తప్పుడు అవగాహనలు ఉన్నాయి. 1 ఫైనాన్స్‌లో విల్, ఎస్టేట్ ప్లానింగ్ హెడ్ శ్రద్ధా నీలేశ్వర్ కొన్ని కీలక విషయాలను వివరించారు. తాను తెలిపిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. పెళ్లయ్యాక కొన్న ఆస్తిలో భాగస్వామికి ఆటోమేటిక్‌గా 50% వాటా రాదు. 'షమీమా ఫరూకీ వర్సెస్ షాహిద్ ఖాన్ (2015)' కేసు ప్రకారం, ఆస్తిలో నివసించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప, పూర్తి యాజమాన్య హక్కులు ఉండవు. చాలామంది పన్ను ఆదా కోసం ఒకరి పేరు మీదనే ఆస్తులు కొంటారు, కానీ విడాకుల సమయంలో ఇది రెండో వ్యక్తికి చట్టపరమైన ఇబ్బందులు కలిగిస్తోంది.

ప్రస్తుతం 42 శాతం మంది పురుషులు తమ సంపాదనలో సగటున 38 శాతాన్ని భరణం లేదా వివాహ సంబంధిత రుణాలకే వెచ్చిస్తున్నారు. ఇది ఆర్థిక ప్రణాళికలో రికార్డుల ప్రాధాన్యతను చెబుతోంది. నిపుణుల సూచనలు. భవిష్యత్తులో ఆస్తి తగాదాలు తప్పించుకోవడానికి కొనుగోలు సమయంలోనే భార్యాభర్తలిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలి. దీనివల్ల సెక్షన్ 80సీ, సెక్షన్ 24(ఎ) కింద ఇద్దరూ పన్ను మినహాయింపు పొందవచ్చు. డౌన్ పేమెంట్స్ లేదా ఈఎంఐలు చెల్లించినప్పుడు ఆ లావాదేవీల రికార్డులను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను భద్రపరుచుకోవాలి. ఆస్తిలో ఎవరి వాటా ఎంతో దస్తావేజుల్లోనే పేర్కొనడం ఉత్తమం. వివాహం అనేది నమ్మకంతో కూడిన బంధం అయినప్పటికీ, ఆర్థిక విషయాల్లో పారదర్శకత ఉండటం నేటి కాలంలో అత్యవసరం. చట్టపరమైన చిక్కులు రాకముందే మేల్కొని ఆస్తులకు సంబంధించిన సరైన పత్రాలను సిద్ధం చేసుకోవడం ఇరు పక్షాలకు శ్రేయస్కరం. తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పు ఈ విషయాన్ని మరోసారి ఘంటాపథంగా నొక్కి చెప్పింది. "భార్యకు పుట్టింటి నుండి వచ్చిన ఆస్తిపై భర్తకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కు ఉండదు" అని స్పష్టం చేస్తూ, మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆస్తి హక్కులకు న్యాయస్థానం ఒక గట్టి రక్షణ కవచాన్ని నిర్మించింది. ఈ కేసులో హైకోర్టు ధర్మాసనం అత్యంత కీలకమైన అంశాలను ప్రస్తావించింది. మహిళలు తమ పుట్టింటి (తల్లిదండ్రుల) నుండి వారసత్వంగా పొందిన ఆస్తిపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటారని తేల్చి చెప్పింది. ఆ ఆస్తిని ఎవరికి ఇవ్వాలి? ఎప్పుడు అమ్మాలి? ఈ వివాదం ఒక ఆసక్తికరమైన మలుపు నుండి మొదలైంది. ఒక మహిళ తనకు తన తల్లిదండ్రుల నుండి వచ్చిన ఆస్తిని తన మనవరాలికి ఇష్టపూర్వకంగా రాసిచ్చింది. అయితే, "భార్య ఆస్తిలో భర్తగా నాకు వాటా ఉండాలి" అంటూ ఆమె భర్త కోర్టు మెట్లు ఎక్కారు. భార్య ఆస్తిపై భర్తకు హక్కు ఉంటుందనే పాతకాలపు ఆలోచనా ధోరణిని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆస్తి ఏ మూలాల నుండి వచ్చిందో, ఆ వంశ గౌరవాన్ని కాపాడటమే చట్టం ఉద్దేశమని కోర్టు స్పష్టం చేసిందిఈ తీర్పు కేవలం ఒక చట్టపరమైన నిర్ణయం మాత్రమే కాదు, ఇది మహిళల 'ఆర్థిక సార్వభౌమాధికారం' పై వేసిన ముద్ర."మహిళ కేవలం ఇంటిని నడిపే గృహిణి మాత్రమే కాదు.. తన ఆస్తిని పాలించే రాణి కూడా!" పుట్టింటి ఆస్తిని భర్త పేరు మీద మార్చాలని ఒత్తిడి చేసే వారికి ఈ తీర్పు ఒక హెచ్చరిక. ఆర్థికంగా మహిళ బలంగా ఉన్నప్పుడే సమాజంలో ఆమెకు నిజమైన గౌరవం లభిస్తుంది. ఈ తీర్పు ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసింది. అత్తగారింటి వేధింపులకు, బలవంతపు ఆస్తి బదిలీలకు ఈ తీర్పు ఒక శాశ్వత పరిష్కారంగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఈ ప్రగతిశీల తీర్పు న్యాయ చరిత్రలో ఒక మైలురాయి. మహిళల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా చట్టం సహించదని ఈ తీర్పు నిరూపించింది. ఇది ఉమెన్ పవర్ కు దక్కిన అసలైన విజయం! ఇకపై మహిళా వారసత్వ ఆస్తి విషయంలో ఆమె మాటే శాసనం.. ఆమె నిర్ణయమే అంతిమం!

# బెంగాల్‌లో కాంగ్రెస్ ఒంటరి పోరు




**కోల్ కత్తా– సూర్య వాస్తవం:** పశ్చిమ బెంగాల్ రాజకీయ ముఖచిత్రం ఎన్నికల వేళ మరింత ఆసక్తికరంగా మారుతోంది. త్వరలో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో జాతీయ పార్టీ కాంగ్రెస్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య ప్రధానంగా పోరు నెలకొన్న ఈ రాష్ట్రంలో.. మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా సొంతంగా అభ్యర్థులను బరిలోకి దించాలని కాంగ్రెస్ అధిష్ఠానం అధికారికంగా తీర్మానించింది. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాల ఖరారుపై ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. ఈ అత్యున్నత స్థాయి భేటీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సహా పలువురు ముఖ్య సీనియర్ నాయకులు పాల్గొన్నారు. బెంగాల్‌లోనిక్షేత్రస్థాయి పరిస్థితులు, అభ్యర్థుల బలాబలాలు, గెలుపు అవకాశాలపై నాయకులు కూలంకషంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తాజా నిర్ణయంతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఒంటరిగా పోటీ చేయాలన్న నిర్ణయానికి ఆశావహుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఏఐసీసీ పశ్చిమ బెంగాల్ ఇన్‌ఛార్జి గులాం అహ్మద్ మీర్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "మా పార్టీ రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లోనూ పూర్తి స్థాయిలో పోటీ చేస్తుంది. ఎన్నికల బరిలో నిలిచేందుకు పార్టీ శ్రేణుల నుంచి ఏకంగా 2,500 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. సీఈసీ సమావేశంలో ఈ దరఖాస్తుల న్నింటిపైనా లోతుగా సమీక్షించాం. త్వరలోనే తుది జాబితాను ప్రకటిస్తాం" అని స్పష్టం చేశారు.

అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేసిన కాంగ్రెస్.. ఈసారి స్వతంత్రంగా అదృష్టాన్ని పరీక్షించుకోనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సగటున ఒక్కో నియోజకవర్గానికి 8 నుంచి 9 మంది నాయకులు పోటీ పడుతుండటం పార్టీ కేడర్‌లో పెరుగుతున్న ఉత్సాహానికి అద్దం పడుతోంది. దశాబ్దాలుగా బెంగాల్‌లో కోల్పోయిన తమ పాత ఓటు బ్యాంకును తిరిగి సొంతం చేసుకోవడంతో పాటు, రాష్ట్రంలో పార్టీ పునాదులను స్వతంత్రంగా బలోపేతం చేసుకోవడానికే కాంగ్రెస్ ఈ వ్యూహాత్మక అడుగు వేసినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రావడంతో కాంగ్రెస్ ప్రచార పర్వం ఇక ఊపందుకోనుంది.

# ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తున్న మావిగన్...





**విజయవాడ– సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత ఐదేళ్లుగా 'రాజధాని' అనే అంశం ఒక ముగింపు లేని ప్రహసనంలా సాగుతోంది. మూడు రాజధానులంటూ గతంలో చేసిన ప్రయోగాలు విఫలమై, ప్రస్తుతం అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తున్న తరుణంలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాజాగా తెరపైకి తెచ్చిన 'మావిగన్' అనే వింత పేరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాస్యాస్పదంగా మారింది. సీరియస్ రాజకీయాలు చేయాల్సిన సమయంలో జగన్ ఇలాంటి వింత పేర్లతో ముందుకు రావడంపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడుతున్నారు. అక్షరాలను కలిపి ఏదో ఇంటర్నేషనల్ బ్రాండ్ పేరులా వినిపిస్తున్న ఈ 'మావిగన్' అనే పదం వినగానే జనం నోరెళ్లబెడుతున్నారు. అసలు ఈ పేరు ఎక్కడ నుండి పుట్టింది? దీని వెనుక ఉన్న లాజిక్ ఏంటి? అని ఆరా తీస్తున్నారు. రాజధాని విషయంలో ఇప్పటికే ప్రజల్లో ఉన్న గందరగోళాన్ని తొలగించాల్సింది పోయి, ఇలాంటి అల్లాటప్పా పేర్లతో కాలయాపన చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "గతంలో మూడు రాజధానులు అన్నారు, ఇప్పుడు ఈ కొత్త 'గన్' ఎక్కడి నుండి వచ్చింది?" అంటూ సామాన్యులు జోకులు వేసుకుంటున్నారు. ఈ 'మావిగన్' పేరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు ఇప్పుడు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది. మీడియా ప్రతినిధులు ఈ పేరును ప్రస్తావించగానే, పవన్ కళ్యాణ్ ఆపుకోలేక నవ్విన తీరు జగన్ రాజకీయ పరిజ్ఞానంపై ఆయనకున్న అభిప్రాయాన్ని స్పష్టం చేసింది. "ఇన్ని వింత పేర్లు వీరికి ఎక్కడ దొరుకుతాయో ఏమో!" అన్నట్లుగా పవన్ ఇచ్చిన ఆ వెటకారపు నవ్వు, జగన్ ప్రతిపాదన ఎంత సిల్లీగా ఉందో చెప్పకనే చెప్పింఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన వ్యక్తి, ఇలాంటి హాస్యాస్పదమైన మాటలతో నవ్వులపాలవ్వడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పవన్ నవ్వు జగన్ వైఖరికి ఒక బలమైన మౌన కౌంటర్ లా మారిందని చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లైన ఎక్స్, వాట్సాప్ గ్రూపుల్లో 'మావిగన్' పై రచ్చ మామూలుగా లేదు. "మావిగన్ అంటే ఏదో కొత్త రకమైన విదేశీ తుపాకీ పేరులా ఉంది" అని కొందరు సెటైర్లు వేస్తుంటే, మరికొందరు "సీజన్ మారినప్పుడల్లా రాజధాని పేరు మార్చడం జగన్ కే చెల్లింది" అని విమ ర్శిస్తున్నారు. జగన్ పాత వీడియోలను, ఇప్పటి మావిగన్ మాటలను కలిపి నెటిజన్లు క్రియేటివ్ పేరడీ వీడియోలు సృష్టిస్తున్నారు. ఒక సీరియస్ రాజకీయ అంశాన్ని జగన్ కామెడీ షోగా మార్చేశారని, అందుకే ఆయనను విమర్శించాలన్నా జాలి వేస్తోందని నెటిజన్లు 'పాపం జగన్' అంటూ హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ చేస్తున్నారు. అమరావతిని అడ్డుకోవడానికి జగన్ ఎన్ని దారులు వెతికినా చివరకు ఇలాంటి సిల్లీ ప్రతిపాదనల దగ్గరే ఆగిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంట్ చట్టం చేస్తున్నా సరే, ఇంకా ఏదో ఒక వింత పేరుతో కాలయాపన చేయడం వల్ల పార్టీకే నష్టమని వైసీపీ నేతలు కూడా లోలోపల మదనపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి, 'మావిగన్' పేరుతో జగన్ రెడ్డి తన రాజకీయాల్లో మరో 'సెల్ఫ్ గోల్' వేసుకున్నారని స్పష్టమవుతోంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన రాజధాని అంశాన్ని ఒక కుళ్లు జోక్ స్థాయికి తగ్గించేలా జగన్ వ్యవహరించడం శోచనీయమని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. ఒకవేళ ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం అయితే, అది బెడిసికొట్టి జగన్ ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేసిందనడంలో అతిశయోక్తి లేదు.

## 35 ఏళ్ల తర్వాత

# అప్పుడు జయలలిత .. ఇప్పుడు విజయ్



**చెన్నై–సూర్య వాస్తవం:** తమిళనాడు అసెంబ్లీలో దళపతి విజయ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఒంటరిగానే పోటీచేస్తున్న తమిళగ వెట్రి కళగం ఏ మేరకు ప్రభావం చూపుతుందో మే 4న తేలిపోనుంది. ఈ ఎన్నికల్లో విజయ్ రెండు చోట్ల నుంచి బరిలో దిగారు. 35 ఏళ్ల తర్వాత ఇలా ఒకే అభ్యర్థి తమిళనాడు ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయడం గమనార్హం. గతంలో అన్నాడీఎంకే అధినేత్రి దివంగత జయలలిత మాత్రమే రెండు చోట్ల పోటీచేసి గెలిచారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే చీఫ్, దళపతి విజయ్ ఒంటరిగా దిగి సాహసం చేస్తున్నారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ శాసనసభ స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగుతున్నారు. తొలి అడుగులో రాజకీయ స్థిరత్వం కోసం వ్యూహాత్మకంగా విజయ్ అడుగులు వేస్తున్నారు. భారీగా ఉన్న అభిమానగణం ఆయనకు ఓటు బ్యాంకుగా మారతారా? అనే సందేహం అందరిలోనూ ఉంది. అందుకే ఒకచోట ఓడిపోయినా మరోచోట గెలుపు సాధ్యమనే ధీమాతోనే రెండు స్థానాలను ఎంచుకున్నట్టు తెలుస్తోంది. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత తర్వాత రెండు స్థానాల నుంచి బరిలోకి దిగుతున్న నేతగా విజయ్ గుర్తింపు పొందారు. తమిళనాడు అసెంబ్లీకి మొత్తం 234 స్థానాలకు ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. ఒక అభ్యర్థి ఒకేసారి రెండు స్థానాల నుంచి పోటీ చేయొచ్చు. ఆ రెండు చోట్లా గెలిస్తే ఏదో ఒక దానికి మాత్రం రాజీనామా చేయాలి. 1991 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బర్గూర్, కాంగేయం నుంచి పోటీచేసిన జయలలిత .. రెండింటిలోనూ విజయం సాధించారు. దీంతో కాంగేయం సీటును వదులుకుని బర్గూర్ ఎమ్మెల్యేగా అమ్మ కొనసాగారు. సరిగ్గా మూడున్నర దశాబ్దాల తర్వాత రెండు అసెంబ్లీ స్థానాల నుంచి విజయ్ బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఈ ఎన్నికల్లో తనకు, అధికార డీఎంకే మధ్యనే పోటీ జరుగుతుందని విజయ్ ప్రకటించారు. ఇక, అన్ని రాజకీయ పార్టీల మాదిరిగానే టీవీకే సైతం ప్రజాకర్షక హామీలను ప్రకటించింది. 2001 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాప్రాతినిధ్య చట్టం నిబంధనలను ఉల్లంఘించేలా ఏకంగా నాలుగు చోట్ల జయలలిత నామినేషన్ దాఖలు చేశారు. కృష్ణగిరి, భువనగిరి, ఆండిపట్టి, పుదుకోటట?ట్టై నుంచి పోటీకి సిద్ధమయ్యారు. కానీ, టాన్సీ భూముల కేసులో ఆమె దోషిగా నిర్ధారణ అయి శిక్ష ఖరారు కావడంతో నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే, 2006 ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి డీఎండీకే అధ్యక్షుడు, కెప్టెన్ విజయకాంత్ పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన కేవలం విరుదునగర్ నుంచి మాత్రమే పోటీచేసి విజయాన్ని అందుకున్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన దిల్మాంగే

### - పుష్పాలు అందజేసి స్వాగతం

**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఒంటిమిట్ట శ్రీకోదండరామయ్య స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏపి సిఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా వేంపల్లెకు చెందిన యువనేత దిల్మాంగే, ముఖ్యమంత్రిని కలిశారు. సిఎం చంద్రబాబుకు పుష్పాలు అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి), దిల్మాంగే ని ముఖ్యమంత్రికీ పరిచయం చేశారు. అనంతరం పార్టీ బలోపేతానికి, పటిష్టతకు మరింత బాధ్యత కలిగి పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## ల్యాబ్‌రేటరీలో తనిఖీ

### - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**లింగాల - సూర్య వాస్తవం:** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ రోటరీను గురు వారం నాడు పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సందర్శించి ల్యాబ్ టెక్నీషి యన్ సురేష్‌ని ఈ వారంలో మలేరియా డెంగ్యూ సంబంధించిన వ్యాధు లు ఏమైనా నిర్ధారణ అయినాయని వివరాలు తెలుసుకోవ డమైనది. ఈ కార్య క్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ వ్యాధులను అరికట్టవచ్చు,?నీటి నిల్వలు లేకుండా చూడాలి అని, ఇళ్ల వద్ద పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని, నిల్వ నీటిలోనే దోమలు గుడ్లు పెడతాయి. రాత్రి వేళల్లో నిద్రించేటప్పుడు తప్పనిసరిగా దోమతెరలు వాడాలి. సాధ్యమైనంత వరకు ఒళ్లు పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలి. ప్రతి శుక్రవారం 'డ్రైడే' గా పాటించి, ఇంట్లోని నీటి తొట్లు, డ్రమ్ములు శుభ్రం చేసుకోవాలి. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కళ్ళ వెనుక నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్ష చేయించుకోవాలి అని సిద్దయ్య తెలిపారు.

## సంస్మరణ సభలో పాల్గొన్న తులసి రెడ్డి, రవీంద్రనాథ్ శర్మ



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** గురువులు సామల జయరామిరెడ్డి, మేడేపల్లి కుల్లాయప్ప చౌదరిల సంస్మానార్ధ సభ గురువారం ఎల్లనూరు మండలం దంతలపల్లి గ్రామంలో ఘనంగా జరిగింది. మహాకవి బమ్మెర పోతన భాగవత భక్త సమాజం, దంతలపల్లి శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రవీంద్రనాథ్ శర్మ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ధర్మము నశించినప్పుడు, అధర్మం ఎక్కువైనప్పుడు ధర్మ సంస్థాపన కోసం భగవంతుడు తన తరఫున భూమి మీదికి తన దూతలను పంపిస్తాడని,వారే అవధూతలు, గురువులు అని,అటువంటి అవధూ తలే సామల జయరామిరెడ్డి, మేడేపల్లి కుల్లాయప్ప చౌదరి అన్నారు. వీరిరువురూ మారుమూల గ్రామాలలో పుట్టినప్పటికీ 57 సంవత్సరాల క్రితమే 1969 వ సంవ త్సరంలో మహాకవి బమ్మెర పోతన భాగవత భక్త సమాజాన్ని స్థాపించి సమాజంలో ఆధ్యాత్మిక పరిమళాలు ప్రసరింప చేశారన్నారు. ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మాన వునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేత్తలతో సమాలో చనలు ప్రశాంతిని కలిగిస్తాయి అన్నారు. రామాయణం,మహాభారతం, మహాభాగ వతం ఈ పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య దిక్సూచికలు. మహావిష్ణువు దశావతారాల వర్ణన వైభవమే మహాభాగవతం. ధ్రువుడు, ప్రహ్లాదుడు అంబరీషుడు, ముచికుందుడు తదితర భాగవతోత్తముల గాథల ద్వారా సమాజానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రం భాగవతం.భాగవతాన్ని వారం రోజులపాటు భక్తిశ్రద్ధలతో చదివినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.భగవాన్ వ్యాసమహర్షి సంస్కృతంలో భాగ వతాన్ని రచించగా సహజ కవి బమ్మెర పోతనా మాత్యుడు మధురమైన తెలుగు భాషలో భాగవతాన్ని ఆంధ్రీకరించాడు. స్వర్గీయ సామల జయరామిరెడ్డి,మేడేపల్లి కుల్లాయప్ప చౌదరి చరితార్థులు, ధన్యజీవులు.వారి జీవితాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి, రవీంద్రనాథ్ శర్మ అన్నారు. ఈ సంస్మ రణ సభలో భాగవత సప్తాహం మీడియా ఇంచార్జ్ యాగంటి బాల కృష్ణారెడ్డి, భాగవతులు రామకంచిరెడ్డి, నరేంద్ర నాయుడు, నాగేశ్వర్ రెడ్డి,వెంకట్ నాయుడు, చినసుబ్బయ్య, కృష్ణారెడ్డి, దత్తరాజ మునీంద్ర స్వామి, బయన్న, నాగ మల్లారెడ్డి, శివనాగిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, కుల్లాయి రెడ్డి, కేశవరెడ్డి, అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ,నామా వినయ్,పెద్ద సంఖ్యలో భాగవతులు పాల్గొన్నారు.

## చక్కటి సమాజ నిర్మాణంలో కీలకం....

# గ్రంథాలయాలు...!

**- బాలల వికాసానికి బాలల సాహిత్యం గ్రంథాలయాలు కీలకం**
**- పుస్తకాలతో నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రజాసైన్స్ వేదిక నాయకులు డా సురేష్ బాబు**

**అనంతపురం - సూర్య వాస్తవం :** చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ, ఓ మంచి పుస్తకం కొనుక్కో' అన్నారు కందుకూరి వీరేశలింగం పంతులు, అదీ పుస్తకం గొప్పతనం. పుస్తకం మనకు జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. గ్రంథాలయా లు విజ్ఞాన భాండాగారాలు. విద్యాలయం, వైద్యాలయం, గ్రంథాలయం, చక్కటి సమాజ నిర్మాణంలో కీలకం. చరిత్రను తెలుసుకోవడంలో, విజ్ఞానాన్ని పెంపొం దించుకోవడంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైంది. ఆధునిక యుగంలో కూడా విజ్ఞానాన్ని పెంపొందించు కోవడం గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. గ్రంథాలయాలు జాతి ఉన్నతికి పట్టుగొమ్మలు. చరిత్రలో యుద్ధాల కంటే విజ్ఞానమే ఎక్కువ స్వేచ్ఛను రగిలించింది, వికాసానికి నాంది పలికింది. చరిత్రలో అలాంటి అనేక మార్పులకు నాంది పలికిన గ్రంథాలయాలు నేడు అంపశయ్య పై ఉన్నాయి.

స్వాతంత్ర్యోద్యమ సమయం లో గ్రంథాలయ ఉద్యమం కీలక భూమిక పోషించింది. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొంతమేరకు రాష్ట్ర స్థాయిలో జనవిజ్ఞాన వేదిక పుస్తకమిత్ర పేరుతో పనిచేసింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజాసైన్స్ వేదిక నాయకులు డా సురేష్ బాబు పుస్తకాలతో నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రభుత్వ బడుల్లో దాతలసహకారంతో విద్యార్థు లకు విజ్ఞానాన్ని అందించేందుకు గత ఐదు సంవత్సరా లుగా కృషి చేస్తూ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య సంబంధించిన యాక్టివిటీస్ చేయడం అలాగే పిల్లల్లో పఠనా శక్తి పెంపొందించేందుకు ఫ్రూట్స్ అనే పేరుతో పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపకల్పన చేశారు. దశాబ్దం కిందట కొత్తపల్లి పేరుతో డా సుబ్బరాజు, డా నారాయణ శర్మ బాలసాహిత్యంలో కొత్త ఒరవడి సృష్టించారు. సుబ్బరాజు హఠాన్మరణం తర్వాత కొద్ది రోజులకు కొత్తపల్లి మూతపడింది. టింబక్టు కలెక్టివ్ పిల్లలో సృజనాత్మకత వెలికితీసేందుకు రెండు దశాబ్దాల కిందట ప్రకృతి బడి ఏర్పాటు చేసింది. పిల్లలకు ఒత్తిడి లేని విద్య అందించాలని ఉద్దేశంతో కొత్త ప్రపంచాన్ని సృష్టించారు. ఇప్పటికీ పిల్లల సాహిత్యంతో పనిచేస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా చిత్ర లేఖనం, ఆట, పాట, కథలు, బొమ్మలు పుస్తకాలు దాదాపు బాల సాహిత్యం, విజ్ఞాన పాఠ్యంశాలు, ఆదర్శ మూర్తుల జీవిత కథలు, కథలు, పొడుపు కథలు, నీతి కథలు, ఆహార అలవాట్లు, వ్యక్తిత్వ వికాసం ఎక్కువగా ఉండేట్లు దాదాపు పదకొండు ప్రచురణ కర్తలు ముద్రించిన పుస్తకాలు పాఠశాలలకు ఇవ్వటం జరుగుతున్నది. నేషనల్ బుక్ ట్రస్ట్, చిల్డ్రన్ బుక్ ట్రస్ట్, ప్రథమ్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, పీకాక్ క్లాసిక్స్, సాహితీ, ఎమెస్కో, అలకనంద, ప్రజా శక్తి, విశాలాంధ్ర, విజ్ఞాన ప్రచురణలు, మంచి పుస్తకం, జయంతి పబ్లికేషన్స్ నుంచి బై లింగ్యువల్ పుస్తకాలు పంపిణి చేస్తున్నారు. గతంలో పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా ప్రభు త్వం కొన్ని విన్నూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది, ఇందులో భాగంగా "వుయి లవ్ రీడింగ్" మరియు పుస్తకాలతో నేస్తం పథకాన్ని 2020 నవంబర్ 26 రాజ్యాంగ దినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని



ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులు, పిల్లల సాహిత్యం పై అభిమానం ఉన్న రచయితలు, పిల్లల కోర్సు కంటెంట్ టీచింగ్ అండ్ అండ్ లార్నింగ్ ప్రాసెస్ లో మార్పులు ఆకాంక్షించే వ్యక్తులు భాగస్వామ్యులను చేసి వారితో నాలుగు వందల పైచిలుకు పుస్తకాలు రాయించి అందులో చాలా పుస్తకాలు ముద్రించారు. స్థానికంగా ఉన్న చారిత్రక గుర్తింపు ఉండి నిరాదరణకు గురిఅయిన వాటిని పిల్లలకు అర్థమయ్యే విధంగా కథలు, కథానికలు, గేయాలు, పొడుపు కథలు ఉన్నాయి. ఎక్కువ భాగం కథలు పెద్దలకు అర్థమయ్యే రీతిలో ఉండడం వలన చాలా పుస్తకాలు రీరైటింగ్ చేస్తున్నారు.

చదవడం మాకు ఇష్టం ద్వారా వాక్యాలు నుండి గ్రంథాల వరకు చదివే అభిరుచి ని అలవాటు చేసి, చదవడంలో ఆనందాన్ని పరిచయం చేసి పిల్లలను పుస్తక లోకంలోకి ఆహ్వానించి ఊహలకు రెక్కలు విచ్చుకునే మహోన్నత ఉద్యమం. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తే ఇన్నాళ్లు పేద మధ్య తరగతి తల్లిదండ్రులు జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్న ప్రైవేటు మరియు కార్పొరేట్ దోపిడీ అరికట్ట వచ్చు. అలాగే స్థానికంగా ఉన్న కళలు, కట్టుబాట్లు, చరిత్ర , ఆహార అలవాట్లు , పండుగలు, సంప్రదాయాలు ఆయా ప్రాంతాల్లో లభ్యమయ్యే వంటలు, తిండి పదార్థాలు, మరుగున పడిపోయిన పాతకాలపు పిండి వంటలు, పండ్లు వాటిపై అవగాహన పెరుగుతుంది. పుస్తక పఠనం ద్వారా పాఠశాల విద్యాభివృద్ధి - సామాజిక బాధ్యత. పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత. సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం -- అభివృద్ధి చెందుతుంది. తమ పిల్లలు బాగా చదువుకుని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారు. అలాంటి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధిలో భాగస్వాము లైతే ప్రాథమిక స్థాయి విద్య అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమే గాక విద్యా ప్రమాణాలు మెరుగవుతాయని




టింబక్టు కలెక్టివ్ కో-ఆర్డినేటర్ అదవి రాముడు తెలిపారు. ప్రజల ఉపయోగార్థం అన్నిరకముల పుస్తకాల ను ఒకేచోట చేర్చి పరిరక్షించు ప్రదేశాన్ని గ్రంథాలయం అని అంటారు.స్కూళ్లల్లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలకు సాంకేతిక అంశాల పట్ల విషయ పరిజ్ఞానం పెంపొందించి వచ్చు. పిల్లల్లో రచనా సామర్థ్యం పెంపొందించడానికి బాలల సాహిత్య వేదికలు ఏర్పరచ డం, తరచూ వర్క్షాపు ఓరియంటేషన్ ప్రోగ్రాం లు నిర్వహించాలి. సర్వ శిక్ష అభియాన్, పాఠశాల విద్యా కమిషనరేట్ మరియు గ్రంథాలయ సంస్థల బలోపేతం చేసి అవసరమైన నిధులు సమకూరిస్తే రేపటి పౌరులను ఉత్తమ పౌర సమాజం దిశగా నడిపించ వచ్చు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాల బాలికందరికి అన్ని విషయాలలో ఆశించిన సామర్థ్యాలు సాధించడం ద్వారా గుణాత్మక విద్యను అందించటం సర్వ శిక్షా అభియాన్ లక్ష్యం.ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం బాలల సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే సాధ్యమైనంత వరకు బోధనామాధ్యమం బాలల మాతృభాషగా ఉండాలి.బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తులను పెంపొందే బోధన జరగాలి.పిల్లలను కేంద్రంగా చేసుకుని వారికి అనువైన బోధనా పద్ధతుల్లో కార్యక్రమాలు, పరిశోధనలు, కనుగొనడం ద్వారా నేర్చుకోవాలి.భయాలు, ఆందోళనల వంటి వాటి నుంచి బాలలకు విముక్తి చేసి వారు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించటంలో సహాయపడాలి. జ్ఞానాన్ని బాలలు అర్థం చేసుకునే విధానం, దానిని అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకన జరగాలి.

ప్రస్తుత పాఠశాలలో అమలవుతున్న అభ్యసనాభి వృద్ధి కార్యక్రమం (లైపు) ద్వారా విద్యార్థి, తరగతి మరియు పాఠశాల వారీగా గ్రేడింగ్ నిర్ణయించి విద్యార్థుల అభివృద్ధికై కృషి జరగాలని ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షులు డా. ముచ్చుకోట సురేష్ బాబు తెలిపారు. కాయగూరలు వ్యాపారం చేసే కమిషన్ ఏజంట్లను, ఫైనాన్స్ కంపెనీ, మద్యం అమ్మకందారులు, సినీ యాక్టర్ల అభిమాన సంఘం నాయకులను గ్రంథాలయ సంస్థలకు ఛైర్మెన్ గా నియమిస్తే ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో తెలుస్తోంది. వారికి కూడా అర్థం కావడం లేదు ఏమి చేయాలో కేవలం గడ్డివాముకు కుక్కను కాపలా పెట్టినట్టుందని నసుగుతున్నారు, చదువు పట్ల నిబద్ధత కలిగిన వారి సేవలను గ్రంథాలయ అభివృద్ధికి ఉప యోగించుకోవాలని పౌర స్పందన వేదిక నాయకులు ప్రా. గంగంపల్లి వెంకటశివారెడ్డి తెలిపారు.

### సాక్షి పత్రికలో వచ్చిన వార్త

## పూర్తిగా వాస్తవాలకు విరుద్ధం

### కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే రాజకీయం

### సాక్షి పత్రికలో వచ్చిన వార్త పూర్తిగా వాస్తవాలకు విరుద్ధం

### మైనింగ్ వ్యవహారంపై నిజాలు బయటపెట్టిన బీటెక్ రవి




**పులివెందుల - సూర్య వాస్తవం** సాక్షి పత్రికలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవమని, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉన్నదని కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే రాజకీయం చేస్తున్నానని సాక్షిలో వచ్చిన కథనాలపై బిటెక్ రవి స్పందించారు. గురువారం పులివెందులలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ? వేంపల్లి మండలం బక్కన్నగారిపల్లి వద్ద ఉన్న మైనింగ్ విషయంలో యజమాని అనుమతులు లేవని చెప్పకుండా తమ నాయకుల వద్ద 90 లక్షల రూపాయల అడ్వాన్స్ తీసుకుని మోసం చేశారని,?యజమాని డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటూ, ఇప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డిని ఆశ్రయించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ మధు, వేల్పుల రాము వంటి నాయకులు ఎటువంటి పర్యావరణ అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తూ వాటాలు పంచుకున్నారని, దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, అలాగే వైఎస్ మధు తొండూరు మండలంలో దాదాపు 200 ఎకరాల భూమిని ఆక్రమించారని,? పులివెందుల నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ ఎక్కడ జరుగుతుందో చూపిస్తానని, ఎంపీ అవినాష్ రెడ్డికి దమ్ముంటే తనతో పాటు దొండ్లవాగుకు రావాలని, తన నిజాయితీ గురించి వివరిస్తూ, కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే రాజకీయం చేస్తున్నానని, అక్రమ సంపాదన తనకు అవసరం లేదని, తమ అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వకపోతే మైనింగ్ యజమానిపై కేసు ఫైల్ చేస్తామని, తమ కార్యకర్తల ప్రయోజనాల కోసం మళ్ళీ అక్కడ పనులు మొదలుపెట్టిస్తామని హెచ్చరించారు.



### హనుమంతుడు ధైర్యానికి ప్రతీక

## శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపం

**వేంపల్లె సూర్య వాస్తవం**హనుమంతుడు ధైర్యానికి ప్రతీకఅని,శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపమని, మహా పండితుడు,బలవంతుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.గురువారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో ఆంజనేయుని విగ్రహానికి పూలమాలవేసి హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ చైత్ర శుద్ధ పూర్ణిమనాడు వాయుదేవుని అంశతో వానర వీరుడు కేసరి, అంజనీదేవి పుణ్య దంపతులకు ఆంజనేయుడు జన్మించారన్నారు. ఆంజనేయుడు మహాబలశాలి, పరాక్రమవంతుడు, ధైర్యవంతుడు బుద్ధిశాలి, పండితుడు, కార్యసాధకుడు గాలి కంటే వేగంగా పయనించగలడు. పర్వతాలను సైతం పెకలించగలడు. అవసరమైతే సూక్ష్మ స్వరూపాన్ని, అవసరమైతే విశ్వరూపం ప్రదర్శించగలడు. భక్తా గ్రేసరుడు .శ్రీరామ భక్తుడుగా భక్తుడు అంటే ఎలా ఉండాలో సమాజానికి ఆంజనేయుడు తెలియచేశాడు. హనుమంతుడు లేకపోతే రామాయణ మహా కావ్యమే లేదని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,. ఐచర్ రమణ,నామా వినయ్, భక్తుడు పసుపులేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని చట్టబద్ధతపై హర్షం





**కదిరి - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి గా పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఉత్తర్వులను అమలు చేయడం కదిరి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, స్కూటర్లపై ర్యాలీ నిర్వహించారు, పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం లో గురువారం సాయంత్రం జరిగిన ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ కూడలి దాకా కొనసాగించారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం నాయకులు మాట్లాడు తూ, రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని అమరావతి గా నిర్ణయించారు అయితే రాజధాని నిర్మాణం లో భాగంగా గడిచిన ఐదుసంవత్సరాలు రాజధాని అభివృద్ధి పనులు సజావుగా జరిగే సమయంలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పరాజయంతో అధికారంలోకి వచ్చిన వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి అమరావతి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దాదాపు ఏ ఒక్క నిర్మాణం ప్రారంభోత్స వానికి కూడా నోచుకోలేని పరిస్థితి నెలకొనిందని విమర్శించారు, అంతేకాకుండా మూడు రాజధానులు పేరుతో వైకాపా ప్రభుత్వం అమరావతి కి భూములు ఇచ్చిన రైతులకు మొండి చెయ్యి చూపించారని దుయ్యబట్టారు, ఈ అంశంపై అమరావతి రైతులు ఎన్నో ఉద్యమాలు చేసినా ఫలితం లేక పోయిందని నిరాశను వ్యక్తం చేశారు, వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపే కార్యక్రమానికి ప్రజలు కృత నిశ్చయంతో వైకాపాకు 151 స్థానాల నుండి 11 స్థానాలకు పరిమితం చేశారు, అనంతరం కూటం ప్రభుత్వం అమరావతి నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షతో అమరావతి రాజధాని పనులను శరవేగంగా ముందుకు తీసుకెళుతున్నాడని ప్రశంసించారు, రానున్న రోజుల్లో సుందరమైన అమరావతిని రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కదిరి మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ నాయకులు కేఎస్ బహావుద్దీన్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, కృష్ణమోహన్ నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు మోపిశెట్టి చంద్రశేఖర్, అనురాధ, ప్రేమలత, సుశీల, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### గ్రామ సచివాలయ సేవలు

# పారదర్శకంగా, వేగంగా అందాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**అన్నమయ్య బ్యూరో-సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం నందిరెడ్డి గారిపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విధానం, ప్రజల వినతులు--ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. హాజరు వ్యవస్థ కచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతాయన్నారు. సచివాలయ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులను, అలాగే జిల్లా కేంద్రం నుండి పంపబడే వినతులు, వివిధ శాఖల సూచనలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామస్థుల సమస్యలను ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భూ రికార్డులు, ల్యాండ్ రిజిస్టర్లను కూడా పరిశీలించిన కలెక్టర్, అన్ని రికార్డులను సక్రమంగా నవీకరించి నిర్వహించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా భూ వివాదాలు తగ్గి ప్రజలకు సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు.సచివాలయంలో అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు ధనుంజయులు, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రుల రాజధాని అమరావతి

### - ప్రిన్సిపాల్ నాగేంద్ర

### - ఆనందాన్ని పంచుకున్న అధ్యాపక బృందం

**వేంపల్లె - సూర్య వాస్తవం:** గతంలో అమరావతి ఎంతో ఘన ఖ్యాతి చెంది ఆంధ్రుల ప్రాబల్యాన్ని దక్షిణ భారత దేశమంతా విస్తరించి కేంద్రంగా ఉండేదని, ప్రస్తుతం అమరావతి ఆంధ్రుల రాజధాని కావడం చాలా ఆనందంగా ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ శాస్వత రాజధానిగా బిల్లు పాస్ అవడంపై గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో అధ్యాపకుల బృందం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం చరిత్ర అధ్యాపకుడు డా.బాల కొండ గంగాధర్ మాట్లాడుతూ దేవతల రాజధానిగా నాడు అమరావతి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, శాత వాహనుల కాలంలో ఆంధ్రుల రాజ ధానిగా అమరావతి కొనసాగింద న్నారు. నేడు నవ్యాంధ్ర ప్రదేశ్ రాజ ధానిగా భవిష్య

### ప్రమాదంలో గాయపడిన

## టీడీపీ వీరాభిమానికి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి పరామర్శ



**శాంతిపురం - సూర్య వాస్తవం:** ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగు దేశం పార్టీ వీరాభిమాని, ఆ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి వి ఎస్ ప్రకాష్ కుమార్ ను మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, శాంతిపురం మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు డి. చలపతి, స్థానిక నేత నారాయణ రెడ్డిలు బుధవారం పరామర్శించారు. శాంతీపురం మండల పరిధిలోని ఎంకె పురం కు చెందిన వివిఎస్ ప్రకాష్ కుమార్ టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి వీరాభిమాని. 2009 లో ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిపించాలనే క్రమంలో అతను ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సందర్భంలో తన కుడి కాలు ఫ్రాక్చర్ అయ్యింది.దీంతో అప్పటినుండి టీడీపీ శ్రేణులు అతనికి అండగా నిలిచారు. కానీ విధివశాత్తు అదే కాలుకు మళ్ళీ నాలుగు సార్లు ప్రమాదం జరిగి ఫ్రాక్చర్ అవడంతో అతను తన మనో నిబ్బరం కోల్పోయాడు. దీంతో అతని పరిస్థితిని గమనించిన స్థానిక టిడిపి నేతలు మంత్రి లోకేష్ కు ప్రకాష్ కు జరిగిన ప్రమాద విషయాన్ని తెలియజేశారు. దీంతో ఆయన సూచన మేరకు అతన్ని తిరుపతి లోని బర్డ్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్చారు. రెండురోజుల క్రితం వైద్యులు అతని కుడి కాలు తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. అందుకు సమ్మతించిన ప్రకాష్ కు వైద్యులు కుడి కాలును తొలగించి చికిత్స చేశారు.ఇపపడతను కోలుకుంటున్నాడు. ఈ క్రమంలో అతన్ని టీడీపీ నేతలు పరామర్శించి ధైర్యం చెప్పారు. తన కుటుంబానికి ఏకైక దిక్కుగా ఉన్న ప్రకాష్ కు టీడీపీ అండగా ఉంటుందని అతన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల సహకారం తో అన్ని విధాలా ఆదుకుంటామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు మీడియా కు తెలిపారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి

## ఘనస్వాగతం పలికిన బిటెక్ రవి



**పులివెందుల - సూర్య వాస్తవం:** కడప జిల్లా పర్యటనలో భాగంగా కడపలోని విమానాశ్రయం కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి స్వాగతం పలికారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హెలీప్యాడ్ వద్ద కడపజిల్లా టీడీపీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా టిడిపి నేతలు మరియు అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హై స్కూల్‌లో ఘనంగా వార్షిక క్రీడా మహోత్సవం



**వేంపల్లె - సూర్య వాస్తవం :** శ్రీ చైతన్య హై స్కూల్, వేంపల్లి లో నిర్వహించిన వార్షిక క్రీడా మహోత్సవం సందర్భంగా వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందడానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు.పాఠశాల డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి మరియు శ్రీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలలో అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్, రన్నింగ్ రేసులు వంటి అనేక విభాగాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. 1వ, 2వ, 3వ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు బహుమమతులుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మెట్టు విశ్వనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కనేకల్ నాయకులు

### మెట్టు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కనేకల్ వైసీపీ నాయకులు



**కనేకల్లు - సూర్య వాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి పుట్టినరోజు వేడుకలకు కనేకల్ పట్టణము నుండి వైఎస్ఆర్సిపి నాయకులు రాయదుర్గానికి భారీగా తరలివెళ్లారు.కనేకల్ మండలం నందు రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి గ తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలం లోని ప్రతి గ్రామము నుండి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు జిల్లా విభాగం మరియు అనుబంధ విభాగం అధ్యక్షులు భారీ సంఖ్యలో బయలుదేరి విశ్వనాథ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మనందరెడ్డి. బీసీ సెల్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి హల్లి నాగరాజు,కోఆప్షన్ నెంబర్ చిన్న సర్మాస్, వేమన,మాజీ జెడ్పిటిసి పి. నాగిరెడ్డి. ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కే బద్రి,ఆలూరు చిక్కన్న. ప్రకాష్ చౌదరి, పనింద్ర గౌడ్,భాస్కర్ రెడ్డి,అంబాపురం భాస్కర్ రెడ్డి, తిమ్మారెడ్డి,అశోక్ కుమార్. కనేకల్ ఎంపిటిసి అశోక్. మభూపీర్ ఎంపీటీసీ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం

### - అందజేసిన వైఎస్ఆర్సిపి కార్యకర్త దాసరి వెంకటరమణ



**శింగనమల - సూర్య వాస్తవం:** సింగనమల మండలం చిన్న మట్ల గొంది గ్రామంలో వైయస్సార్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంజీవరాయలు మృతి విషయం తెలుసుకున్న సింగనమల నియోజక వర్గం వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మాజీమంత్రి సాకే శైలజనాథ్ సంజీవులు కుటుంబాన్ని పరామర్శించారు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాసరి వెంకటరమణ తో కలిసి సంజీవులు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. ఈ సందర్భంగా సాకే శైలజనాథ్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ సీనియర్ కార్యకర్త సంజీవులు మృతి పార్టీకి తీరని లోటు అని ఆ కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కార్యకర్త దాసరి వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్, నాగలగుడెం అనంతగిరి రెడ్డి మాజీ డీలర్ ఆది, చిన్నమట్లగొంది మాజీ సర్పంచ్ నాగలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in

# సంతలో పశువులను అమ్మినట్టు
# పసిపిల్లలను విక్రయించడం ఏంటి

## బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ధ్వజం



- సాక్షాత్తు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరగడం అన్యాయం
- ప్రాణం నిలబెట్టాల్సిన వాళ్లే ప్రాణానికి ఖరీదు కట్టడం ఎంతవరకు సబబు
- పసిపిల్లల విక్రయాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి

**చెన్నూరు- సూర్య వాస్తవం**

చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న అన్యాయాలపై ఉన్నత వైద్యాధికారులు చర్యలు చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు పెడబల్లె వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. ప్రాణాలు నిలబెట్టాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు ప్రాణాలకు ఖరీదు కట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సాక్షాత్తు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పసిబిడ్డలు విక్రయించడం ఏంటని ఇలాంటి దారుణమైన ఘటనలు చెన్నూరు మండలంలో ఎక్కడ జరగలేదని, ఇప్పుడు కొంతమంది వైద్య వృత్తిలో ఉంటే కూడా ఇలాంటి దారుణాలకు పాల్పడం బాధాకరమన్నారు. చెన్నూరు మండల పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల అమ్మకం జరిగిందనే వార్త చెన్నూరు చరిత్రలోనే ఇది మొదటిసారి అని ఇది చాలా దారుణమైన విషయమని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లలకు రక్షణ లేకపోతే ప్రజల్లో నమ్మకం పోతుందని ఈ విషయమై ఇప్పటికే మండల ప్రజలు చాలామంది భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రజలకు సరైన వైద్యం అందిస్తారని ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని అలాంటిది వైద్య సిబ్బంది ఇలాంటి దారుణాలకు పాల్పడితే అది వైద్య వృత్తికే సిగ్గుచేటని ఆయన అన్నారు. ఎంతోమంది వైద్యులు అనేక రకాల జబ్బులతో తమ వద్దకు వచ్చే ప్రజలకు ఎంతో సహనంతో వైద్యం అందిస్తారని అలాంటి డాక్టర్లకు ఇలాంటి వారు చేసే పనుల ద్వారా మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే మండల వ్యాప్తంగా చెడ్డ పేరు చోటుచేసుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా తప్పుడు మార్గంలో నడిచే వారి ద్వారా వైద్య వృత్తి చాలా అనర్థాలకు దారిచేస్తుందని దీనిపైన ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




# జయహో అమరావతి
# జయ జయహో అమరావతి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఐదున్నర కోట్ల ఆంధ్రుల కలలు నేడు సాకారమయ్యాయి. ఒకప్పుడు "మీ రాష్ట్ర రాజధాని ఏది?" అనే ప్రశ్నకు స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉండగా... నేడు యావత్ తెలుగుజాతి గర్వంగా మా రాజధాని అమరావతి" అని చెప్పే స్థాయికి చేరుకుంది.తెలుగు ప్రజల కలల రాజధాని అమరావతి చట్టబద్ధతను పొంది, లోక్‌సభ మరియు రాజ్యసభల్లో ఆమోదం పొందడం చారిత్రాత్మక ఘట్టం. ఇక నుంచి అమరావతి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, భవిష్యత్తుకు దారితీసే కేంద్రబిందువుగా నిలవనుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని 44 ఏళ్లుగా కాపాడుతూ వచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే. అదే సంకల్పంతో నేడు రాజధాని అమరావతికి చట్టబద్ధత తీసుకువచ్చి, ప్రజల పట్ల తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకుంది కూటమి ప్రభుత్వం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అచంచల సంకల్పం, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకారం, కేంద్ర ప్రభుత్వ మద్దతు, రాష్ట్రంలోని కూటమి పార్టీల సమన్వయం, యువ నాయకుడు మంత్రి శ్రీ నారా లోకేష్ కఠోర శ్రమ ఈ సమష్టి కృషి ఫలితమే నేడు అమరావతికి లభించిన ఈ చట్టబద్ధ గుర్తింపు.ఏపీ ప్రజల చిరకాల వాంఛ అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించిన లోక్‌సభ, రాజ్యసభ, కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలుగువారందరికీ గర్వకారణమైన రాజధానిని నిర్మించే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అమరావతి తెలుగు ప్రజల గర్వకారణం... భవిష్యత్ తరాల ఆశాకిరణం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# అమరావతి రాజధాని ఆమోదం

## పులివెందులలో కూటమి శ్రేణుల ఘనంగా సంబరాలు



**పులివెందుల - సూర్య వాస్తవం:**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటు ఉభయసభలు చారిత్రాత్మక ఆమోదం తెలపడంపై పులివెందుల నియోజకవర్గంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ శుభ పరిణామాన్ని పురస్కరించుకుని గురువారం పులివెందులలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూలి , అమరావతిని రాజధానిగా సుస్థిరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు నిదర్శనమని కొనియాడారు. గత ఐదేళ్లుగా అమరావతి కోసం రైతులు చేసిన పోరాటం, పడ్డ కష్టం వృథా పోలేదని, ధర్మమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు ఆమోదంతో రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడ్డాయని, ఇకపై నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా వెలుగొందుతుందని ధీమా వ్యక్తం చేశారు.?అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని, బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ వేడుకల్లో కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. జై అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ చేసిన నినాదాలతో పులివెందుల పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అమరావతి చట్టబద్ధతపై
# టిడిపి శ్రేణులు సంబరాలు

## - టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమం



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు పాపి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్,డక్కా రమేష్,జబీబుల్లా,రెడ్డయ్య,ఫయాజ్,గండికోట శివ,అనిల్,మదార్ మరియు బాల ప్రతాప్ పాల్గొన్నారు.

# పెన్నాహోబిలంలో
# అభివృద్ధి పనులను పరిశీలించిన ఆర్థికమంత్రి

**ఉరవకొండ - సూర్య వాస్తవం**

ఉరవకొండ నియోజకవర్గం పెన్నాహోబిలం క్షేత్రంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. పురాతనమైన మరియు పవిత్రమైన కోనేరుల అభివృద్ధి గురించి మంత్రికి ఆలయ ధర్మకర్త నాగరాజు వివరించారు.? పెన్నాహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలోని నాలుగు కోనేరులు వున్నాయి. ?కోనేరుల అభివృద్ధి ప్రణాళికలు ?పునరుద్ధరణ కోనేరులోని పూడిక తీత పనులు చేపట్టడం మరియు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం.?సుందరీకరణ కోనేరు చుట్టూ మెట్లు, గ్రానైట్ పనులు మరియు యాత్రికుల కోసం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం.వంటి పనులు జరుతున్నాయి. ?నీటి శుద్ధి కోనేరు నీరు ఎల్లప్పుడూ స్వచ్ఛంగా ఉండేలా ఫిల్ట్రేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం.?యాత్రికుల సౌకర్యాలు:



భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి వీలుగా బట్టలు మార్చుకునే గదులు మరియు సేద తీరడానికి గార్డెనింగ్ సౌకర్యాలు.?పర్యాటక ప్రాముఖ్యత?పెన్నా నది తీరాన వెలసిన ఈ క్షేత్రం ఆధ్యాత్మికంగానే కాకుండా, పర్యాటక పరంగా కూడా ఎంతో ప్రాధాన్యత కలిగినది. మంత్రి గారి పర్యటన ద్వారా ఈ ప్రాంతానికి నిధుల కేటాయింపు వేగవంతమై, త్వరలోనే కోనేరులు సరికొత్త రూపు సంతరించుకుంటాయని ఆశిద్దాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీమ్ సమర్పించిన ఈ డెవలప్మెంట్ ప్లాన్స్ ద్వారా స్థానిక పర్యాటక రంగానికి పెద్ద పీట వేసినట్లవుతుంది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిప్రసాద్, ఏపిఓ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ విజయకుమార్, సూర్యప్రకాష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

### అమరావతికి చట్టబద్ధత
# ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె - సూర్య వాస్తవం** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని దేశ పార్లమెంటు వేదికపై ఘనంగా ప్రకటించడాన్ని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలతో స్వాగతించారు. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ -- నా రాజధాని అమరావతి'' అని ఐదుకోట్ల మంది గర్వంగా నినదిస్తున్న ఈ చారిత్రాత్మక సందర్భాన్ని జనసేన పార్టీ ఘనంగా జరుపుకోవాలని కేంద్ర కార్యాలయం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ నేతృత్వంలో దీపాలు వెలిగించారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజధాని సాధనలో అమరావతి రైతులు, మహిళలు చేసిన త్యాగాలను గుర్తుచేసుకుని, ఆ పోరాటానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలా అండగా నిలిచారో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని -- అదే అమరావతి అనే నమ్మకంతో జరిగిన పోరాటం ఫలితంగా ఈ విజయం సాధించబడిందని దాసరి రవిశంకర్ స్పష్టం చేశారు. ప్రతి జనసేన పార్టీ కార్యకర్త ఈ ఘన సందర్భాన్ని ఉత్సాహంగా జరుపుకొని అమరావతికి తమ మద్దతును చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

### రగ్బీ రేస్ ప్రారంభం..
# 3న జిల్లా జట్ల ఎంపికలు

**చెన్నూరు - సూర్య వాస్తవం:** ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3న కడప మున్సిపల్ స్టేడియంలో పురుషులు, మహిళల సీనియర్ రగ్బీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు వి. ధన నారాయణ, కోచ్ పోలంకి గణేష్ బాబు తెలిపారు.2002--2009 మధ్య జన్మించిన క్రీడాకారులు అర్హులు. ఎంపికైన జట్లు ఏప్రిల్ 5 నుంచి కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయి. ఆసక్తి గల వారు ఉదయం 8 గంటలకు ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు. సంప్రదించవలసిన నంబర్: 8297059998




## కడప జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ కి ఘనంగా వీడ్కోలు

### - పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం:** కడప జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి (సీఈఓ) ఓబులమ్మ వీడ్కోలుసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం అత్యంత ఆత్మీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి పాల్గొని, ఓబులమ్మ ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ..ఓబులమ్మ సీఈఓగా జిల్లా పరిషత్ అభివృద్ధికి మరియు గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ, పాలనాపరమైన అంశాల్లో ఆమె చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆమె అందించిన సేవలు జిల్లాకు గర్వకారణమని, ఆమె భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లతా రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ఓబులమ్మ తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## పంచాయతీ ప్రత్యేకాధికార్లు తక్షణం బాధ్యతలు చేపట్టాలి

### జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య ఆదేశం

**అనంతపురం - సూర్య వాస్తవం :**



పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గురువారం నుంచి ప్రత్యేకాధికారు ల పాలన మొదలైందని ఉమ్మడి అనంతపురం ఉమ్మడి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య ఆదేశించారు. ఇదే అంశంపై గురువారం సాయంత్రం ఆయన ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలతో అత్యవసరంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించిన వారు తక్షణం బాధ్యతలు చేపట్టాలని స్పష్టం చేశారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పవన్ విమర్శించే హక్కు జగన్‌కు లేదు?

## జనసేన ఇంచార్జ్ గౌతమ్ కుమార్

**ఉరవకొండ - సూర్య వాస్తవం:** జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు అన్ని ఆపద్దపు మాటలే .పవన్ కళ్యాణ్ పై కూటమి ప్రభుత్వం పై మాట్లాడే అర్హత జగన్ మోహన్ రెడ్డి కి లేదు.. వైస్సార్సీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ 25 వ స్థానంలో ఉన్న శాఖను 1వ స్థానం కి తీసుకు వచ్చిన ఘనత పవన్ కళ్యాణ దక్కుతుంది. జగన్ మోహన్ రెడ్డి కి మతి భ్రమించి పేర్ల పిచ్చిపోలేదు అందుకే జగన్ పేరు ఉండేలా మావిగన్ అని రాజధానికి పేరు పెట్టాలని ఆలోచన .ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్ట భద్రత కల్పించే బిల్లు రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి , ముఖ్యమంత్రి చంద్రబాబుకి ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఉరవకొండ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ హింసించేరాజు 23వ పులకేశి అని ఒక తమిళ డబ్బింగ్ సినిమాలో వడివేలు హీరో ఆ సినిమాలో వడివేలు తీసుకునే పిచ్చి నిర్ణయాలకు అతడితో పాటు అతడి రాజ్యం కోసం ప్రతిసారీ చిక్కుల్లో పడుతుంది. ప్రజల ముందు తలదించుకోవల్సి వస్తుంది. జగన్ కూడా సేమ్ వడివేలు క్యారెక్టర్ కి సీక్వెల్ లాంటివాడనీ . 24వ పులకేశి. ప్రజలను హింశిస్తున్నాడనీ ఈ ఆంధ్రా పులకేశిని ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టినా బుద్ధి మారలేదనీ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాట్లాడిన మాటలు మొత్తం అవాస్తవాలే పారదర్శకంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం జరుగుతున్న అమరావతిపై జగన్ మోహన్ రెడ్డి భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడి తనకేమైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో ప్రశ్నించాల్సింది పోయి... అసెంబ్లీలో అడుగు పెట్టకుండా ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం సరికాదు. రాష్ట్రానికి రాజధాని అనేదే రాజ్యాంగంలో లేదంటాడు. తను మూడు రాజధానులు ఏర్పాటు చేశానంటాడు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు లను కలిపి మావిగన్ పేరుతో ఏర్పాటు చేయవచ్చు కదా అని సలహా ఇస్తారు. ఈయన తీరు చూస్తుంటే



మతిస్థిమితం కోల్పోయి లేనట్టు ప్రజలకు అర్థం అవుతుంది.

పవన్ కళ్యాణ్ ఉపముఖ్య మంత్రిగా, పంచాయతీరాజ్ మంత్రిగా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో మన పంచాయతీలను నిలిపే కృషి చేసి పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన ఐదు అవార్డులు జగన్‌కు కనిపించడం లేదా ? జనసేన అధినేత పవన్ వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు చేస్తూ ప్రెస్మీట్ పెట్టడానికే బెంగళూరు నుంచి తాడేపల్లి ప్యాలెస్ కు వచ్చే జగన్ పవన్ కళ్యాణ్ గారిపై కామెంట్స్ చేయడం సిగ్గుచేటు. అయ్యా జగనూ నువ్వు చెప్పే కాకమ్మ కబుర్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు నమ్మరు. కూటమి పాలనలో ప్రజలు సుభిక్షంగా సురక్షితంగా ఉన్నారు. వైసీపీ విధానం రాజధాని విషయంలో మొదటి నుంచి సరిగా లేదని సిద్ధాంతం గానీ, స్పష్టత గానీ, విధానం గాని లేని పార్టీ అని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా అరాచకం జరగాలనేది ఆ పార్టీ కాన్సెప్ట్ ఆ పార్టీ నాయకుడి ఆలోచనే ఆ పార్టీ నేతలకు ఉంటుంది. విధ్వంసం, అశాంతిని మాత్రమే ఆ పార్టీ బలంగా కోరుకుంటుంది. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడి అయిదేళ్లు సెట్లు వేసుకొని అదే పాలన అని, బటన్లు నొక్కడమే సంస్కరణలు అని అనుకున్న వారికి రాజధాని విషయంలో పెద్ద కలలు ఉండాలని అనుకోవడం భ్రమ. వైసీపీ పాలలో ఒక స్థిరమైన అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పరచకుండా ఐదు కోట్ల ఆంధ్రులని మోసం చేశారు. అధికారం పోయాక ఇప్పుడు మూడు అభివృద్ధి రీజియన్లు, ప్లాన్ బి అంటూ మావిగన్ అనే కొత్త పాట పాడుతున్నారు. ఈ మూడు ముక్కలాట విధానం... రాత్రి ఏ పబ్ జీ గేమ్ లో చూశాడో మళ్లీ మొదలుపెట్టాడు. మావిగన్ అంటే ఏదో గేమ్ పేరులా ఉంది.

కూటమి ప్రభుత్వం కూడా రాజధానిని విజయవాడ, గుంటూరు మధ్య ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దీనికి తగిన ప్రణాళికతో ముందుకు వెళుతోంది. 2024లో మూడు ముక్కలాట ఆడిన జగన్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. అయినా ఆయన బుద్ధి మారలేదు.అమరావతి పునర్నిర్మాణా నికి కేంద్ర తగిన విధంగా సహకరిస్తోంది. అమరావతి ప్రాధా న్యతనను కేంద్రం గుర్తించింది. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి పునర్నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.50 వేల కోట్ల ప్రాజెక్టులకు గ్రౌండింగ్ చేశాం. బడ్జెట్ లో అమరావతికి తగని ప్రాధాన్యం ఇస్తూ అమరావతి పనులు వేగం పుంజుకోవడం జగన్ జీర్ణించుకోలేకపో తున్నారు. ప్రజలను భయపెట్టేలా, పెట్టుబడిదారు ల్లో అయోమయం నెలకొల్పేలా మరోసారి మూడు రీజియన్లు అంటూ నాటకం మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్ కు ఒకే రాజధాని అది అమరావతి మాత్రమే.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలు చేస్తున్నారు అని జగన్ ఆరోపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఎన్ని రోజులు.. ఎక్కడ ఉంటున్నారో.. ఎలా పాలన చేస్తున్నారో జగన్ ఒకసారి పరిశీలిస్తే పవన్ కళ్యాణ్ గారి పనితీరు అర్థం అవుతుంది. 25వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ను ఒకటో స్థానానికి తీసుకువచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ గారికి దక్కుతుంది. కనీసం సచివాలయానికి కూడా వెళ్లకుండా సెట్లు వేసి పరిపాలన చేసిన మీరు.. పవన్ కళ్యాణ్ గురుంచి మాట్లాడే అర్హత జగన్ లేదు. గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి ఏ మంత్రి ఉండేవారో కూడా తెలియని పరిస్థితి నుంచి గర్వంగా ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ శాఖగా చెప్పుకొనే పనులు చేశారు. సంస్కరణలు తెచ్చారు. గ్రామీణ వికాసానికి దారి చూపుతున్నారు. పవన్ కళ్యాణ్ పనితీరు, ముందుచూపు, ఆయన ఆలోచనలు అత్యుత్తమమైనవి. అవి ఆకాశం లాంటివి. దాని మీద ఉమ్మి వేస్తే అది తిరిగి మళ్లీ జగన్ మీదనే పడుతుంది. జాగ్రత్త..

మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లి, గిరి పుత్రుల బాధలను అర్థం చేసుకుంటూ పాలన సాగిస్తున్నారు. డోలి రహిత రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతూ అడవి తల్లి బాట పేరుతో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రెస్ మీట్ అవగానే బెంగళూరు వెళ్ళిపోయే మీరు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడతారు.

అమరావతికి వైసీపీ వ్యతిరేకం అని ప్రజల ముందు చెప్పండి. అంతేగాని లేనిపోని కారణాలు చెప్పి పార్లమెంట్లో రాష్ట్ర రాజధాని బిల్లుకు మద్దతు ఇవ్వకకపోవడం వైసీపీ కుట్రపూరిత ఆలోచనలకు ప్రతిరూపం.జగన్ రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదు అని చెప్తున్నారు.. మీ హయాంలో మరి మూడు రాజధానులు అని ఎలా అన్నారు.

అధికారంలో ఉన్నప్పుడు సొంత పేర్లు పథకాలకి, ఊర్లకి, ప్రభుత్వ కార్యక్రమానికి పెట్టుకున్న మీరు రాజధాని విషయంలో కూడా మీ పేరు వచ్చేలా ప్లాన్ చేసుకున్నారు. ఇంకా పేర్ల పిచ్చి పోలేదు. అంతగా పిచ్చి ఉంటే మీ ఇంటికి జగన్ జంగిల్ అనిపెట్టుకోండి. ఈ పేర్లు పిచ్చి, రంగులు పిచ్చి మీకు ఎప్పటికీ పోదు. వైసీపీకి ప్రజలు 11 ఇచ్చినా బుద్ధి రాలేదంటే మరోసారి దీనిపై ప్రజలు కూడా సీరియస్ గా ఆలోచించి... అవి ఇవ్వడం కూడా వృథా అనేలా వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా తీర్పు ఇస్తారు అని తెలియచేశారు.

---

### ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి అంటూ ప్రకటించడం పై

# రాయచోటి టిడిపి శ్రేణుల సంబరాలు

**- రాష్ట్ర ప్రజలను అవమానించిన వైకాపా పార్టీని తరిమికొట్టండి**

**- బిల్లుకు ఆమోదం తెలిపిన దేశంలోని అన్ని పార్టీలకు ధన్యవాదాలు**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రకటించడంపై దేశంలోని అన్ని పార్టీలకు అభినందనలు తెలపండి అని మంత్రివర్యులు యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఇచ్చిన పిలుపుమేరకు రాయచోటి పట్టణంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు సంబరాలు చేసుకున్నారు మొదటగా అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం కొవ్వొత్తులతో కాంతులతో భూమి ఇచ్చిన రైతులకు బిల్లుకు ఆమోదం తెలిపిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన కుట్రపన్నారని వింగింగా మావిగన్ అని పేరు పెట్టుకోండి అని ఉచిత సలహా ఇస్తూ రాష్ట్ర ప్రజలను అవమానపరిచారని అందులో భాగంగానే పార్లమెంటులో రాజ్యసభలో వైకాపా పార్టీ బైకాట్ చేస్తూ రాష్ట్ర ప్రజలను అవమానించినటు వంటి వైకాపా పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. భూములు ఇచ్చిన రైతులకు గత ప్రభుత్వంలో అనేక రకాల అవమానాలు లాఠీ దెబ్బలు అక్రమ నిర్బంధాలు అక్రమ అరెస్టులు న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు పాదయాత్ర అనేక విధాలుగా చిత్రహింసలు గురి చేసినప్పటికీ అంతిమంగా అనేక రకాల పోరాటాలతో రాష్ట్ర రాజధానిని అమరావతిగా నామకరణం చేసి చట్టసభలలో బిల్లు ఆమోదం కావడం ఆనందదాయకమని పార్టీ నాయకులు తెలిపారాష్ట్ర తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అల్లంపల్లి రాంప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు భూక్య విశ్వనాథ నాయక్ ,మాజీ కౌన్సిలర్లు హారున్ భాష , చలపతి రసీదు మస్తాన్ మహబూబ్ బాషా సంజీవరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయ కులు కొండారెడ్డి గంగిరెడ్డి ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు శంకర్ నాయక్, రమేష్ శ్రీనివాసులు నాగన్న టీడీపీ సీనియర్ నాయకులు మహమ్మద్ సయ్యద్ అబ్దుల్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

## అభివృద్ధి పాలన కూటమితోనే సాధ్యం

**- టిడిపి మండల ఇన్‌ఛార్జి రఘునాథ్ రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** అభివృద్ధి పాలన టిడిపి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నేత, వేంపల్లె మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ ప్రధాన రహదారి నుండి పంట పొలాలకు వెళ్లేందుకు కొత్త సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రైతు సంక్షేమాభివృద్ధికీ తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

### కనేకల్ జూనియర్ కళాశాల విద్యార్థుల

## హిందీ టాలెంట్ పరీక్షలో విజయం





**కనేకల్ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లాలో హిందీ సేవా సదన్ మహా విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి హిందీ టాలెంట్ ఎగ్జామ్‌లో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మరోసారి తమ ప్రతిభను చాటుకు న్నారు. ఈ పరీక్షల్లో కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా స్థాయికి అర్హత సాధించడం జరిగింది. మండల స్థాయిలోనే తమ ప్రతిభను నిరూపించుకున్న ఈ విద్యార్థులు, అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా పూజారి అర్చన సెకండ్ ఇయర్ ఎంపీసీ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంది. మరోవైపు ఎస్. హెచ్. సుమియా నజినిన్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ రాష్ట్ర స్థాయి హిందీ టాలెంట్ ఎగ్జామ్‌కు ఎంపిక కావడం ద్వారా కళాశాలకు మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది.విద్యార్థుల ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు ఆనందం వ్యక్తం చేస్తూ, "విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కృషి చేస్తే మరిన్ని ఉన్నత స్థాయిలను అధిరోహించగలరని" తెలిపారు. అలాగే హిందీ భాషా అభివృద్ధికి ఇలాంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కళాశాల అధ్యాపకులు కూడా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయంతో కనేకల్ ప్రాంతంలో ఆనంద వాతావరణం నెలకొంది.

---

### మాంచో ఫెర్రర్ను కలిసిన

## పామిడి విశాల ఫెర్రర్ వికలాంగుల సమైక్య



**పామిడి -సూర్య వాస్తవం :** ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పామిడి విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్య సభ్యులు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ని గురువారం మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది. ఆర్ డి టి (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) సంస్థకి ఎఫ్ సి ఆర్ ఏ మంజూరైన సందర్భంగా శ్రీ మాంచో ఫెర్రర్ గారికి శాలువా గప్పి అభినందనలు తెలపడం జరిగింది. వికలాంగుల కోసం మరిన్ని కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని హరినాథ్ రెడ్డి తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శేషావలి, ఉపాధ్యక్షుడు మౌల, పామిడి విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమాఖ్య ప్రెసిడెంట్ కేశవ చారి, గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు సర్వేష్, ఉపాధ్యక్షుడు శివన్న మరియు ప్రసాద్, ఈశ్వర్, హరి, నాగభూషణ, ధనుంజయ ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

---



### ప్రజల వద్దకే సంక్షేమం

## పేదల సేవలో ముందుండే ప్రభుత్వం

**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం:** ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమం చేరేలా చేస్తున్న ప్రభుత్వం నిజంగా పేదల పక్షపాతి ప్రభుత్వం అని నిరుపేద కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పేదల సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాపకంగా ప్రతిష్ట చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పులివెందుల మండలం ఎర్రబల్లి పంచాయతీలో నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పులివెందుల మండల అధ్యక్షుడు మార్తల జగన్ మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు రెడ్డి, పంచాయతీ సిబ్బంది,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# అమరావతికి చట్టబద్ధతపై
# అనంతలో అంబరాన్నంటిన సంబరాలు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు
- టవర్ క్లాక్ వద్ద బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు
- 11 గంటల 11 నిమిషాలకు దివ్యమైన ముహూర్తంలో చట్టబద్ధత ప్రారంభమైందన్న దగ్గుపాటి
- ఇక అమరావతిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరు కదిలించలేరన్న ఎమ్మెల్యే



**అనంతపురం - సూర్య వాస్తవం :** అమరావతి రాజధానిగా పార్లమెంటులో 11 గంటల 11 నిమిషాలకు దివ్యమైన ముహూర్తంలో చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టారని, ఈ బిల్లుకు 11 పార్టీలు మద్దతు తెలిపాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఏపీకి అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత లభించిన నేపథ్యంలో అనంతపురం నగరంలో భారీ స్థాయిలో సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద ఈ సంబరాలు జరిగాయి. బాణాసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి నగరవాసులకు అందజేస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆరోజు రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా విభజిస్తే... ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధానిని లేని రాష్ట్రాన్ని ఒక రూపుకు తెచ్చారన్నారు. బస్సులో నుంచే పాలన సాగిస్తూ అమరావతి నిర్మాణానికి రూపకల్పన చేశారన్నారు. అయితే ఆ తర్వాత ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారన్నారు. విశాఖపట్నం, కర్నూలు, అమరావతి అంటూ రోజుకో మాట.. పూటకో అబద్ధం చెబుతూ ఐదేళ్లు పాలన సాగించారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారు ఎవరు అధికారంలోకి వచ్చినా అమరావతి నుంచి ఇటుక కూడా కదిలించకూడదన్న ఉద్దేశంతోనే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తుంటే జగన్ దీనికి సమాధానం చెప్పలేక విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పై నమ్మకంతో వేలాదిమంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారన్నారు. అలాంటి రైతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు. ఈరోజు రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందన్నారు. భవిష్యత్తులో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా.. ఏపీకి రాజధాని మాత్రం అమరావతిగా మాత్రమే ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, కొండవీటి భావన, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, డైరెక్టర్ బెస్త పవన్ కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీలో 13 మందికి
# కారుణ్య నియామకాలు

- నియామక ఉత్తర్వులు అందజేసిన జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, బోయ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 13 మందికి కారుణ్య నియామకాల కింద జెడ్పీ అధికారులు ఉద్యోగ అవకాశం కల్పించారు. ఈ మేరకు జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య నియామక ఉత్తర్వులు గురువారం అందజేశారు. వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ చైర్ పర్సన్ ఛాంబర్ లో జరిగిన కార్యక్రమలో ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకున్న వారు చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఏఓలు నియాజ్, నందకిషోర్, శ్రీవాణి, శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ అరుణ కుమారి పాల్గొన్నారు.

# ఎస్కే యూనివర్సిటీ నూతన రెక్టార్‌గా ఆచార్య అనిత



**అనంతపురం - సూర్య వాస్తవం :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎన్.వి.ఆర్ జ్యోతి కుమార్ ఆదేశాల మేరకు మేనేజ్మెంట్ విభాగానికి చెందిన మాజీ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య బి అనిత ని రెక్టార్గా నియమిస్తూ రిజిస్టార్ డాక్టర్ ఈ రమేష్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉన్నత విద్య.. అంతా మిథ్య

## - ప్రమాదపుటంచున ఉన్నత విద్య



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం వచ్చి ఇరవై రెండు నెలలు గడుస్తున్నా ఉన్నత విద్యను విస్మరించారు.

ఇంకా కొన్ని విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులు లేరు. తల్లికి తిండి పెట్టలేదు కానీ పిన్నమ్మకు బంగారు గాజులు కొని పెడుతున్నారంటే వెనకటికి ఒకడు, ఉన్న ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు చక్కపెడదామన్న ఉద్దేశం లేదు ఉత్తరాంధ్రకు జార్జియా యూనివర్సిటీ తెస్తు న్నారు. మన లోకేష్ బాబు. ఆంధ్రాలో విద్యారంగం ప్రపంచానికి రోల్ మోడల్ అవుతుంది అని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రభుత్వ విద్యాలయాలను బలోపేతం చేయకుండా ఎలా సాధ్యపడుతుందో అర్థంకావడం లేదు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ లో చదివిన విద్యాశాఖ మంత్రి ప్రవచనాలు బోధించే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతికత మానవ సంబంధాలు మెరుగుపడడానికి సలహాదారులుగా నియమించి విద్యార్థులకు శాస్త్రీయ స్పృహ, శాస్త్రీయ తెంపరితనం ఇంకిత జ్ఞానం లేకుండా పాతరేశారు. కొత్త సినిమాలకు ఆఘమేఘాల మీద రేట్లు పెంచి అజ్ఞానాన్ని, అవివేకాన్ని, అస్లీలత ప్రజలకు చేరువ చేసే పనిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం రే మామ ఏక్ పెగ్ లా అంటూ దబిడి దిబిడే పాటల్లో నటించిన వారికి పద్మ అవార్డులు ఇచ్చి సత్కరిస్తున్నారు. ఊడిపోయే జుట్టు ఎంత ఒత్తిన ఏముంది అంటాడు సినారె, అయ్యవార్లు లేక, రీసర్చ్ గ్రాంటులు, బ్లాక్ గ్రాంట్స్ లేక శ్మశాన ప్రశాంతత నెలకొన్న విశ్వవిద్యాలయాలలో ఏడాదికి రెండు సార్లు అడ్మిషన్లని యూజీసీ ప్రకటించింది. దశాబ్ద కాలంగా దేశంలో విశ్వవిద్యాలయాలలో చలనం లేకుండా పోయింది. విశ్వవిద్యా లయాల పరిస్థితి సమీక్షించుకుంటే అశాంతి, అలజడులు, సుదీర్ఘ పోరాటాలకు ప్రధాన కారణం బోధన సిబ్బంది నియామకాలే అని గ్రహించగలం. బోధన, పరిశోధన, క్రమశిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే అధ్యాపకులను నియమించాల్సిందే. విశ్వవిద్యాలయాలకు అద్భుతాలు సృష్టించే శక్తి ఉంది, విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ప్రభుత్వం గ్రహించాలి. విద్యార్థులపై తరగతి బోధన విధానం తీవ్ర ప్రభావం చూపుతుంది, అధ్యాపకులు సైతం విద్యార్థులను ప్రభావితం చేసే విధంగా బోధన విధానాలు, సామర్థ్యాలు ఉన్నతీకరించుకోవాలి. విశ్వవిద్యాలయం పరీక్షల్లో అనేక మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉంది, అలాగే వివిధ వర్సిటీల్లో అమలులో ఉన్న పరీక్షల విధానం సమగ్ర అధ్యయనం చేసి విద్యార్థులకు లాభం చేకూర్చే పద్ధతిని అవలం బించు కోవాలి. విద్యా విధానంలో నాణ్యత తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి, ప్రధానంగా పాలన, ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతి, ఏపీఐ స్కోర్, పర్ఫామెన్స్ బేస్డ్ అకడమిక్ స్కోర్ వంటి కీలకాంశాలు విద్యా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఉన్నత విద్యాధికారులు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తూ వీటిలో సీట్లు భర్తీ అయిన తర్వాత మొక్కుబడిగా అడ్మిషన్లు చేపడుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో సీట్ల భర్తీ జూన్ నెలలో ముగుస్తుంది, ఇక్కడ ఆగస్టు అయినా అడ్మిషన్ ప్రక్రియ మొదలవదు. పరిస్థితి ఇలాగే ఉంటే 2030 నాటికి దేశంలో 80 శాతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పడతాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇంజనీరింగ్ కళాశాల కనీసం ఇరవై శాతం సీట్లు భర్తీ కాక మూసివేశారు. డిప్లొమా విద్య ఇంకా దారుణంగా కేవలం 35 శాతం అడ్మిషన్లు అయింది పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయాలకు మరింత స్వేచ్ఛను అందించినప్పుడే ఉన్నత విద్య, పరిశోధన రంగంలో నాణ్యత మెరుగుపడుతుంది అలాగే దేశీయ విశ్వవిద్యాలయాలలో విద్య పరిశోధన రంగంలో అంతర్జాతీయ విద్యా సంస్థల పోటీ పడాలంటే రీసెర్చ్ గ్రాంట్లు, మైనర్, మేజర్ ప్రాజెక్టులు రూపకల్పన చేయాలి. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ పొటెన్షియల్ ఎక్సెలెన్స్ ఉన్న విభాగాలు ఒక్కటీ లేదు. దేశంలో ఉన్నత విద్య రంగానికి కేటాయిస్తున్న నిధులు ఇతర అన్ని రంగాల కంటే అత్యల్పంగా ఉంది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఉన్నత విద్యారంగానికి కేటాయించే నిధులు పెంచడంతో పాటు వివిధ మార్పులకు అవకాశం కల్పించాలి . విశ్వ విద్యాలయాలు గుర్తింపులు ఇవ్వడాన్ని రద్దు చేసి, పరీక్షా విధానంలో సమూల మార్పులు తీసుకు వచ్చినప్పుడు విద్యా రంగంలో నాణ్యతతో కూడిన ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యారంగానికి దశాబ్దం క్రితం వరకు ఎంతో ప్రాధాన్యం ఉండేది, విశ్వవిద్యాలయాలు సమాజ ఉన్నతికి దోహదపడే విధంగా ఉండాలి. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, సిలబస్ నిర్ణయించడంలో, అమలులోకి తీసుకు రావడం అధ్యాపకుడి పాత్ర ప్రధానంగా ఉండి, జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, విలువలు పెంచేదిగా విద్య ప్రణాళిక ఉండాలి. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది అధ్యాపకులు లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించడానికి ప్రైవేటు కన్సల్టెన్సీలు ఉన్నాయి. లోపం ఎక్కడుంది గ్రహించకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. విద్యార్థిని కేంద్రీకృతం చేసుకొనే పద్ధతి ఈనాడు అవసరము,



ఓపన్‌బేస్ ఎడ్యుకేషన్ విధానాన్ని విస్తృతపరిస్తే విద్యార్థి విజ్ఞాన స్థాయి మెరుగుపడుతుంది. సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది, కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొత్తగా ప్రవేశ పెడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లార్నింగ్, క్వాంటం, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ అంశాలు అధ్యాపకులు బోధించడానికి అధ్యాపకులకు బోధనా సామర్థ్యాలు లేవు. అకడమిక్ స్టాఫ్ కాలేజీలు మూతపడి చాలా రోజులయ్యింది. పరిశోధన ప్రాజెక్టులు కొన్ని మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతున్నాయి, వాటికి కారణం నిధులు నిలిపివేయడం లేదా తగ్గించడం జరుగుతుంది. ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలు తో నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మెరుగైన జీతాలు లేక ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీతాలే లేక ప్రైవేటు ఉపాధ్యాయులు కాలం వెలిబుచ్చుతున్నారు. ఈ సంక్షోభం ఇక్కడితో ఆగదు, అజ్ఞాన సమాజం లో వికృత రూపాలు తో సామాజిక సంక్షోభం రాబోతున్నది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, విద్యా రంగంలో నిష్ణాతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు మంచి జీతాలు ఇచ్చి పర్యవేక్షణ ఏర్పాటు చేసి విలువలతో కూడిన విద్య ప్రమాణాలను తీసుకొనిరావాలి. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు లేవు అధ్యాపకులకు బోధన సామర్థ్యాలు అంతకంటే లేవు. యాభై సంవత్సరాలు ముందు వెలసిన విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ స్టాఫ్ కాలేజీ లు మూతపడి దశాబ్దం అవుతుంది. రిఫ్రెషర్ కోర్సులు, ఓరియెంటేషన్, స్టాఫ్ డెవలప్మెంట్ కోర్సు అన్నీ అనీత విద్య లాగా టీవీలు, కంప్యూటర్లలో బోధిస్తున్నారు. విద్యాలయాలంటే బిల్డింగులు స్థలాలు కాదు, అధ్యాపకులు లేకుండా విశ్వ విద్యాలయాలు ఎలా నడుపుతారో బోధ పట్టం లేదని విద్య పరిరక్షణ కమిటీ ముచ్చుకోట .డా సురేష్ బాబు తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభించిన డిఎంహెచ్ఓ

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :**

అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ.....వేసవి కాలం కావడంతో రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ అధిక శాతంలో మంచినీరు తీసుకోవలసి ఉండడం చేత ఎక్కడికక్కడ మంచినీరు లభ్యత అవసరమని ఈ పరిస్థితుల్లోనే కార్యాలయంకు పనుల మీద వచ్చే ప్రజలకు, కార్యాలయం ముందు వెళ్లే ప్రజల దాహం తీర్చడం కోసం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రజలుఎండల నుండి రక్షణ పొందాలి.**

-ఎండల తీవ్రత తగ్గే వరకు వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ముఖ్యంగా వివిధ వ్యవసాయ, ఇతర వృత్తిపరమైన పనులు చేసేవారు అలాగే వివిధ పనుల కొరకు ప్రయాణించేవారు ఎండ తక్కువగా ఉన్నటువంటి సమయం లో ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత వేళల్లో తమ పనులు ముగించుకోవాలని, ఒకవేళ ఎండకు పోయిన తలమీద రుమల



కానీ లేదా టోపీగాని, గొడుగును గాని తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు అలాగే చిన్నపిల్లలు, వయసు మళ్ళిన వారు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎండ తీవ్రత నుండి పూర్తిగా రక్షణ పొందాలని ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో బయటకి రాకపోవడం మంచిదని అదే సమయంలో ప్రతి ఒక్కరు తగిన మోతాదులో కనీసం రోజుకు 6 లీటర్ల నుండి 8 లీటర్ల వరకు మంచినీటిని తీసుకోవాలని అదే సమయంలో ద్రవ పదార్థాలను, కొబ్బరినీరు, పళ్ళ రసాలు, పళ్ళు, ఆకుకూరలు అధిక మోతాదులో తీసుకోవాలన్నారు. మసాలా పదార్థాలు గానీ ఆల్కహాల్ ను గానీ తీసు కోపోవడమే మంచిదని తెలిపారు.వడదెబ్బకు గురైనచో అట్టివారిని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు పొందాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది వడదెబ్బ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని అలాగే అవసరమైన వారికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందించాలని కోరారు. చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విష్ణుమూర్తి ,డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, కార్యాలయ పరిపాలన పర్యవేక్షకులు శ్రీనివాసులు, మాధవి లత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# ప్రజా సమస్యలపైన అధికారులు దృష్టి పెట్టాలి

## - ఎంపీపీ వీరనారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** బ్రహ్మంగారి మఠం మండలంలోని 14 సచివాలయాల వారిగా 11 గ్రామ పంచాయతీలలో ఉన్న గ్రామాల వారిగా ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని సర్పంచ్ పదవీకాలం ముగించడంతో అధికారులు ప్రజా సమస్యల పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టి గ్రామాలలో పరిశుద్ధం తాగునీటి వివిధ రకాల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని ఆయన పేర్కొన్నారు అందులో భాగంగానే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల అభివృద్ధి అధికారి వై రామచంద్ర రెడ్డి మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్ణయించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని 14 సచివాలయం వారిగా గ్రామాలలో సమస్యలను నేలత్తకుండా సమస్యలపైనే పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఈనెల 25 నుండి బ్రహ్మంగారి బ్రహ్మోత్సవాలను ప్రారంభమవుతాయని పరిశుద్ధ పనులు తాగునీటి సమస్యలు పైనే ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు అదేవిధంగా శాఖల వారీగా అధికారులతో సమావేశంలో చర్చించారు పెండింగ్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలు రైతు యూరియా సమస్యలు పైన చర్చించారు గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో మార్పులు పెండింగ్లో ఉన్న బిల్లులు పంచాయతీ రాజ్ శాఖలో బిల్లులు పైన చర్చలు కొనసాగాయి అంగన్వాడి కేంద్రాలలో పోషక ఆహారం పైన అధికారులతో సమీక్ష చర్చించారు రెవెన్యూ సమస్యలపై డిప్యూటీ తాహశీల్దార్ తో చర్చించారు ప్రస్తుతం గోల్డెన్ సర్వేలో అధికారులు సర్వే లను పక్కాగా డేటాను సేకరించడం జరిగిందని సర్వే ద్వారా రైతులకు సమస్యలను పరిష్కరించేందుకే గోల్డెన్ సర్వే చేపట్టడం జరిగిందని దీనిద్వారా సమస్యలను పరిష్కారం జరుగుతాయని ఆయన తెలిపారు, మత్స్యకార శాఖలో జరుగుతున్న అవినీతిపై సమావేశంలో వాడివేడిగా శాఖ అధికారులతో ఎంపీపీ చర్చించారు దీనిపైన మీడియా ప్రతినిధులతో మత్స్యకార శాఖ అధికారుల కాంట్రాక్టర్ల చేతివాటంతో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టే విధంగా చూడాలని మీడియా ప్రతినిధులు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు అధికారులపై ఎంపీపీ మండిపడ్డారు శాఖల వారీగా అధికారులు విధులు నిర్వహించాలని అవినీతికి ఆస్కారం కల్పించకుండా ప్రజలకు సేవ చేసే విధంగా చూడాలని ఎవరైనా విధుల్లో ప్రజలకు అన్యాయం చేస్తే సహించమని ఎంపీపీ వారిని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, డిప్యూటీ డిఎంహెచ్వో, మల్లేష్ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, కానాల మల్లికార్జునరెడ్డి సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్, యల్లటూరి సాంబశివరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, శ్రీనివాసులు, విజయభారతి, మండల విద్యాశాఖ అధికారులు పుల్లయ్య వెంకటేశ్వర్లు, సిడిపిఓ, ముంతాజ్ బేగం, సూపర్వైజర్, ప్రత్యూష, పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు ఎంపీ టీసీలు వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిని రాజధానిగా ఆమోదించడం మనందరికీ గర్వకారణం

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:**ప్రజల రాజధానిగా అమరావతిని ప్రకటించడం చారిత్రాత్మక ఘట్టం అని, ఇది మనందరికీ గర్వకారణం అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రజల కలలు నేడు నెరవేరాయన్నారు. దేశ రాజధానిగా ఢిల్లీ చరిత్రలో ఎలా ఉందో, అదే మాదిరిగా బౌద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతి ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అసెంబ్లీలో చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని, అమరావతిని రాజధానిగా ప్రకటించడం, తీర్మానించడం, కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్కు రాజధానిగా ప్రకటిస్తూ అధికారికంగా కేంద్రం ఆమోదించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాలు సూచనల మేరకు... జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామా మండల స్థాయిలలో మహిళలచే రంగోలి, దీపాలు వెలిగించడం, ప్రతి ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్కు అమరావతిని ఏకైక శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ లోక్సభ, రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా డిఆర్డిఏ, మెప్మా, విద్య శాఖల ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో మహిళలు రంగోలి లు తీర్చిదిద్ది, దీపాలు వెలిగించి సంబరాలను చేసుకున్నారు. మనకు శాశ్వత రాజధాని ఏర్పాటు కావడంలో విశేషంగా కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, దేశ ప్రధానికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నట్లు పలువురు జిల్లా వాసులు ఈ సందర్భంగా తమ వర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

# దత్త పాదుక క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



**పామిడి –సూర్య వాస్తవం :** పామిడిలోని అనఘా అత్రేయ దత్త పాదుక క్షేత్రంలో చైత్రమాసం పౌర్ణమి సందర్భంగా గురువారం సామూహిక రమ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అలాగే ఉదయం అనఘా దేవి దత్తాత్రేయులు అభిషేక అర్చనలు, సుమేరు శ్రీచక్ర కుంకుమ అర్చన, హనుమాన్ విజయోత్సవం సందర్భంగా కార్య సిద్ధి హనుమాను ప్రత్యేక పూజలు చేశారు. గణపతి సచ్చిదానంద, బాలస్వామి ఆశీస్సులతో భక్తాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.


# ప్రభుత్వ సేవలు ముంగిటకు... ఆసుపత్రిలోనే పింఛన్ పంపిణీ



**కనేకల్ – సూర్య వాస్తవం:** ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు తీసుకువెళ్తూ మానవత్వాన్ని చాటుకున్న సచివాలయ సిబ్బంది మరోసారి ప్రశంసలు అందుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని లబ్ధిదారురాలు మల్లేశమ్మ అనారోగ్యంతో కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన సచివాలయ సిబ్బంది, డిప్యూటీ ఎంపీడీవో షేక్ షా వలి, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు షేక్ ముజ్జు కలిసి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా మార్చి నెలకు మంజూరైన పెన్షన్ మొత్తాన్ని ఆమెకు నేరుగా అందజేశారు. ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలన్న సంకల్పంతో అధికారులు చూపుతున్న చొరవను స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మల్లేశమ్మ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమరావతి చారిత్రాత్మక విజయం

## - అమరావతికి మద్దతుగా ఇంటిలో దీపపు వెలుగులు



**తొండూరు – సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ఆదేశాల మేరకు అమరావతికి మద్దతుగా దీపం వెలిగించిన టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మిద్దె.మురళి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ...ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని అన్న మా నిబద్ధత నేడు నిజమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైబరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టినట్లే, అదే దూరదృష్టితో అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాం. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ఆడిన రాజకీయ నాటకానికి నేడు ముగింపు పలికింది.రాయలసీమ బిడ్డగా, అమరావతి అభివృద్ధి మన అందరి గర్వకారణం. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఎంపీకి, ఉద్యమకారులకు, ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు మిద్దె మురళి తెలిపారు.

# అమరావతికి చట్టబద్ధత

## - ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని దేశ పార్లమెంటు వేదికపై ఘనంగా ప్రకటించడాన్ని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలతో స్వాగతించారు. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ -- నా రాజధాని అమరావతి" అని ఐదుకోట్ల మంది గర్వంగా నినదిస్తున్న ఈ చారిత్రాత్మక సందర్భాన్ని జనసేన పార్టీ ఘనంగా జరుపుకోవాలని కేంద్ర కార్యాలయం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ నేతృత్వంలో దీపాలు వెలిగించారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజధాని సాధనలో అమరావతి రైతులు, మహిళలు చేసిన త్యాగాలను గుర్తుచేసుకుని, ఆ పోరాటానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలా అండగా నిలిచారో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని -- అదే అమరావతి అనే నమ్మకంతో జరిగిన పోరాటం ఫలితంగా ఈ విజయం సాధించబడిందని దాసరి రవిశంకర్ స్పష్టం చేశారు. ప్రతి జనసేన పార్టీ కార్యకర్త ఈ ఘన సందర్భాన్ని ఉత్సాహంగా జరుపుకొని అమరావతికి తమ మద్దతును చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# చల్లని మజ్జిగ నీటి ఏర్పాటుచేసిన ఉల్లికల్లు రంగారెడ్డి

**శింగనమల– సూర్య వాస్తవం :**సింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల జూనియర్ కళాశాల ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు సమీపంలో చల్లని మజ్జిగ తాగునీరు ఏర్పాటు చేసిన ఉల్లికల్లు రంగారెడ్డి. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ శ్రీ ఋషి శృంగ మహాముని వారి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం మొదలు పెడుతున్నట్టు తెలిపారు ముందుగా స్వామివారి చిత్రపటంకు పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రామ్ చరణ్ యాదవ్ మజ్జిగ చల్లటి త్రాగునీరు తో ఈ కార్యక్రమం మొదలు పెట్టినట్లు తెలిపారు .ఎండ తీవ్రతలను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం చల్లని నీరు మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో బాటసారులకు దాహం తీర్చేందుకు మజ్జిగ నీరు అందించడం గొప్ప సేవగా భావిస్తున్నట్లు ఉల్లికల్లు రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగనమల గ్రామ ప్రజలు మండల ప్రజలు స్వామివారి భక్తులు వెంకటేష్,ఎర్రముని, ఆంజనేయులు వెంకట మునీంద్ర, గొల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



# పీఎండిఎస్ పద్ధతిలో విత్తనగులికలు తయారీ చేసి నవధాన్య సాగు





**వేముల –సూర్య వాస్తవం :** వేముల మండలం దుగ్గన్నగారిపల్లి గ్రామంలో కేశవ రెడ్డి పొలం లో నాలుగు ఎకరాల్లో పీఎండిఎస్ పద్ధతి లో నవధాన్యాలు సీడ్ పేలెట్రైజేషన్ చేసి దాదాపు 25 రకాలు విత్తనాలు ప్రధాన పంటలు పెట్టు ముదుస్తుగా వర్షదారా భూమి లలో మరియు చీని తోటలలో వేసుకోవాలి అని ప్రకృతి వ్యవసాయ జిల్లా సిబ్బంది ఎన్ప్ఏలు శ్రీనాథ్ రెడ్డి, నరసింహన్ రెడ్డి రైతులకు ఎటిఎం ఆఫ్ మూన్ మోడల్ గురించి వివరించి, 4 ఎకరాల్లో విత్తనాలు విత్తించడం జరిగింది అదేవిధంగా భాస్కర్ రెడ్డి కషాయాలు ద్రావనాలు గురించి వివరించడం బయో రీచర్చ్ సెంటర్స్ లలో అన్ని కషాయాలు ద్రావనాలు, పీఎండీఎస్ కిట్స్ అందుబాటులో ఉంటాయి అని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా మూలి లక్ష్మీదేవి పొలం లో రైతులకు ఎటిఎం మోడల్ పీఎండ్స్ ఫీల్డ్ స్థాయిలో మోడల్ రైతులు స్వాతి కి చూపించి ఎన్ ఎఫ్ ఎ శ్రీనాథ్ రెడ్డి, వాటి ఉపయోగకరమైన అంశాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేముల మండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంఛార్జిలు, మోడల్ మేకర్స్, ఐసిర్పిలు, లీడ్ ఫార్మర్స్ రైతులు హాజరయ్యారు.

# బదిలీపై వెళ్తున్న డాక్టర్ శివ కార్తీక్ రెడ్డికి ఘన సన్మానం

**పామిడి– సూర్యవాస్తవం :** పామిడి సామజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారిగా డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు మెరుగైన సేవలు అందించి ఇటు పేషెంట్లు మరియు సిబ్బంది మన్ననలు పొంది ప్రమోషన్ వచ్చి కదిరి సి హెచ్ సి హాస్పిటల్ కి బదిలీ వెళుతున్న సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చౌహాన్ అంజి నాయక్ వారి సేవలను గుర్తించి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి గారిని చిరు సన్మానం తో పామిడి ప్రసిద్ధిగాంచిన శ్రీ భోగేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది మీరు మున్ముందు మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నాము ఈ కార్యక్రమంలో పామిడి హాస్పిటల్ సిబ్బంది. బిజెపి నాయకులు. మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి. ఉపాధ్యక్షులు సుందరయ్య. బిజెపి పెద్దవడుగూరు ఇంచార్జ్ వీరాంజనేయులు. మెడికల్ ఆఫీసర్ మహేష్ కుమార్ . హెడ్ నర్స్ శివ కుమారి తదితర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.



# ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల కల నెరవేర్చిన.. సీఎం చంద్రబాబు

- ఆంధ్ర రాజధాని అమరావతి.. నిర్ధారించడం శుభశకునం
- ఆంధ్రులు గర్వపడే రాజధాని అమరావతి.
- ఒకే రాష్ట్రం ఒకే రాజధాని ర్యాలీలో ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం - సూర్య వాస్తవం : ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆంధ్రులు గర్వపడే రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్ విభజన బిల్లు-2014 చట్ట సవరణకు పార్లమెంటు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదాన్ని తెలపడం ఆనందదాయకమన్నారు. రాయదుర్గం పట్టణంలో గురువారం నిర్వహించిన “ఒకే రాష్ట్రం ఒకే రాజధాని” కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయదుర్గం వినాయక సర్కిల్ లో ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ... చట్ట సవరణకు దేశంలోని 11 పార్టీలు కలసి మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. దేశం మొత్తం బాసటగా నిలబడటం తెలుగు వారందరికీ ఎంతో గర్వ కారణమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారంతో లోకేష్ బాబు వేగంతో అమరావతి శరవేగంగా పరుగులు తీస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. 2028 నాటికి ప్రధాన భవనాలన్నీ పూర్తి అవుతాయని, ప్రపంచంలోని ప్రతి ఆంధ్రుడు గర్వించదగ్గ రాజధానిగా అమరావతి నిలుస్తుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి మినహా ఇక వేరే ఆలోచన ఎట్టి పరిస్థితుల్లో భవిష్యత్తులో ఎవరికీ ఉండదని స్పష్టం చేశారు. చట్ట సవరణపై దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తం వ్యక్తం అవుతుంటే..! “ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెది “ మరోదారి అన్నట్లు వైకాపా తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోందని ధ్వజమెత్తారు.






వైకాపా బిల్లును వ్యతిరేకిస్తూ రెండు సభల్లోను ఆపార్టీ వాకౌట్ చేయడం చూస్తుంటే... అమరావతిపై వైసీపీ ఎంత కడుపుమంట, ద్వేషం, కక్షతో రగిలిపోతోందో అర్థమవుతుందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రకటిస్తుంటే ఒక్క వైకాపా మాత్రం తన విద్వేషాన్ని చాటుకుందన్నారు. ఉభయసభల్లో వాకౌట్ చేయడం వైకాపా చేసిన చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. బిల్లును వ్యతిరేకించడం ద్వారా రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత వైసిపి కోల్పోయిందన్నారు. మరోవైపు ఎవరికీ తెలియని మావిగన్ అనే కొత్త పేరు ఆయన తెరపైకి తీసుకురావడంతో ప్రపంచ దృష్టిలో జగన్ ఓ జోకర్ గా మిగిలిపోయేలా చేసిందన్నారు. ఇలాంటి పిచ్చి ఆలోచనలతో జగన్ కు మైండ్ దొబ్బిందని కాలవ ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో మహిళలు నిర్వహించిన అమరావతి ఉద్యమం ఓ కలికితురాయిగా నిలిచిపోతుందన్నారు. వారి పోరాటపటిమ భావితరాలకు ఓస్ఫూర్తిగా గుర్తుండిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, బిజెపి నాయకులు వసుంధర, అంబోజి రావ్, మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు,కాలవ సన్నన్న, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు, ప్రశాంతి, బండి భారతి,వేణు,కడ్డిపూడి మహబూబ్ బాషా, పూజారి శివ, పైతోట అంజి,వాల్మీకి సిద్ధప్ప,కరెన్న, బంగి శంకర్,జావేద్, గొనభావి రమేష్,యాలపుల వెంకటేశు లు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి లోకసభ, రాజ్యసభలో చట్టబద్ధత

- మండల కేంద్రంలో టిడిపి సంబరాలు



**వేముల - సూర్య వాస్తవం :** అమరావతికి లోకసభ మరియు రాజ్యసభలో చట్టబద్ధత కల్పించబడిన నేపథ్యంలో, అమరావతి రైతులకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వేముల మండల కేంద్రంలో దీపాలు వెలిగించి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి ముఖ్యంగా పాల్గొని, అమరావతి రైతుల దీర్ఘకాల పోరాటానికి న్యాయం జరిగిందని తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ అమరావతికి లోకసభ మరియు రాజ్యసభలో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు.అమరావతి రైతులు ఎన్నో సంవత్సరాలుగా చేసిన త్యాగాలు, పోరాటాలు, ఆత్మస్థైర్యానికి ఇది న్యాయం చేసిన రోజు అని పేర్కొన్నారు. అమరావతి కేవలం ఒక రాజధాని మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన తెలిపారు.రైతులు తమ భూములను రాష్ట్ర అభివృద్ధి కోసం సమర్పించగా, వారికి న్యాయం జరగడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.అమరావతి నిర్మాణం త్వరితగతిన పూర్తవ్వాలని, రైతుల ఆశలు నెరవేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని వేముల మండల కేంద్రంలో దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని, ఇది రైతుల విజయానికి ప్రతీక అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సాఫీగా సాగిన సామాజిక తనికి ఓపెన్ ఫారం

- 12,71,59727 కోట్ల పనులకు ఆడిట్
- 46 4057 రికవరీ






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాయచోటి లోని మండల పరిషత్ కార్యాలయం నందు సామాజిక తనిఖీ 26 విడత లో భాగంగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు జరిగిన పనులపై గ్రామస్థాయిలో తనిఖీ నిర్వహించి గురువారం మండల స్థాయిలో ప్రజావేదిక నందు చదివి వినిపించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం పాల్గొని సామాజిక బృందం వారు చేపట్టిన తనిఖీ సంబంధించి పలు సమాచారాన్ని క్షుణ్ణంగా చదివి వినిపించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని సమావేశంలో తెలిపారు. ఇందులో ఉపాధి హామీ ద్వారా9,34,85,904. పంచాయతీరాజ్ విభాగం ద్వారా =3,36,73823. మొత్తం ఖర్చు=12,71,597, ఇందులో రికవరీ మొత్తం=464057, ఫైన్ వేసిన మొత్తం=25000, పనులు సరి చేయవలసిన మొత్తం=370000. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి సూర్య, ఏపీడి మధుబాబు ఏపీఓ రమేష్ సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరూ పాల్గొన్నారు.

# అమరావతి బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం...

## - జనసేన నాయకులు ధనుంజయ ఆధ్వర్యంలో సంబరాలు

**పామిడి - సూర్య వాస్తవం :** పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి బిల్లుకు ఆమోదం లభించిన సందర్భాన్ని పురస్కరించుకుని పామిడి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకోవడం జరిగినది ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్కి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంధకారంలో ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్రానికి వెలుగులు నింపేలా రాజధాని గా అమరావతిని నిర్ణయిస్తూ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ ఆనందాన్ని కలిగించిందని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది అమరావతి దేశంలోనే మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ దీపాలని వెలిగించి టపాసులు పేలుస్తూ నాయకులు ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ, ప్రధాన కార్యదర్శి షేక్షావలి, వేణుగోపాల్, కార్యదర్శి పెన్నోఓబులేష్, తాడపత్రి సిద్ధు,, జనసేన సాధక్ సూర్య నారాయణ, నక్కల రామాంజనేయులు, వీర ప్రతాప్, చలపతి, మురళి, నెమలపల్లి మురళి శివ,నవీన్, రవితేజ,నాగేష్, బిజెపి నాయకులు బిజెపి మండల అధ్యక్షులు అంజి నాయక్ బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుమార్ సుధీర్ అలాగే పామిడి పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## అమరావతికి చట్టబద్ధత కల్పించడం సంతోషకరం

- దేవస్థాన చైర్మన్ పీవీ రమణ



**వేంపల్లె - సూర్య వాస్తవం:** అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా నిలబెట్టే దిశగా లోక్‌సభ, రాజ్యసభలో బిల్లులు ప్రవేశపెట్టడం రాష్ట్ర చరిత్రలో మైలురాయి. కూటమి పార్టీల శ్రేణులు ఈ నిర్ణయాన్ని హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప దేశంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలపడం ఆంధ్రప్రదేశ్ ప్రజల గెలుపు.ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని అన్న మా నిబద్ధత నేడు నిజమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైబరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టినట్లే, అదే దూరదృష్టితో అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ఆడిన రాజకీయ నాటకానికి నేడు ముగింపు పలికింది అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒంటిమిట్టలో జరుగు సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్న రోజే ఈ బిల్లు అమలు కావడం చాలా సంతోషదగ్గ విషయమని, రాముడు 12 సంవత్సరాల అరణ్యవాసం చేసి తిరిగి రాజ్యాధికారం ఏ విధంగా నిలబెట్టుకున్నాడో ఆ విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అష్ట కష్టాలు పడి తిరిగి శాశ్వత రాజధాని దక్కించుకొని మన అమరావతికి చట్టబద్ధత కల్పించడం అంతే సంతోష్కరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి మాజీ వెంకటస్వామి, నల్ల మేకల రామస్వామి, కె విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘనంగా వీడ్కోలు పలికిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని 11 పంచాయతీలలోని సర్పంచుల పదవీకాలం బుధవారం ముగిసిన సందర్బంగా మండల కార్యాలయంలో మండల సమావేశం ముగిసిన అనంతరం ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఎంపీడీవో వై రామచంద్రారెడ్డి డిప్యూటీ తాసిల్దార్ జాన్సన్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఎల్లటూరి సాంబశివరెడ్డి మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్ మరియు మండల నాయకుల సమక్షంల మండల అధికారులు సమక్షంలో ఘనంగా పూల మాల వేసి బిషాలు వతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఎంపీపీ వీర నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్పంచులు వారి పదవీకాలం అంతయు ఆ యా పంచాయతీల్లో మెరుగైన సేవలందించారని ప్రసంగించారు.

## వైభవంగా శ్రీ మల్లేశ్వర స్వామి రథోత్సవం



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** ఉరవకొండ భక్తిశ్రద్ధలతో సాగిన మల్లేశ్వర స్వామి వారి రథోత్సవ వేడుక. ఉదయం స్వామివారికి జరిగిన ప్రత్యేక పంచామృతాభిషేకాలు, విశేష అర్చనలు. నయనానందకరం సాయంత్రం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ రథంపై కొలువుదీరిన స్వామివారి ఉత్సవమూర్తి భక్తజన సందోహం వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, రథాన్ని లాగి తమ మొక్కులు చెల్లించుకున్న భక్తులు. ”హర హర మహాదేవ.. శంభో శంకర..” నామస్మరణతో ఉరవకొండ వీధులు మారుమోగాయి. భక్తుల కోలాహలం, మంగళ వాయిద్యాల సందడి మధ్య మల్లేశ్వర స్వామి రథోత్సవం కనుల పండువగా సాగింది. స్థానిక ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకను విజయవంతం చేశారు.

## ప్రభుత్వ ఆదేశాలు పట్టని శాఖలు విద్యుత్ దీపాల అలంకరణ ఏదీ

**అనంతపురం - సూర్య వాస్తవం :** అమరావతికి ఆమోదం లభించిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయంలోను విద్యుద్దీపాలతో అలకంరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే అనంతపురంలో కొన్ని శాఖల అధికారులు ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయలేదు. ముఖ్యంగా కలెక్టరేట్ సమీపంలో ఉన్న పంచాయతీ రాజ్ శాఖ అనుబంధం పీ.ఆర్.యూ శాఖ కార్యాలయ అధికారులు ఖర్చు ఎందుకనకున్నారో ఏమో పట్టించు కోలేదు. కార్యాలయ భవనాలు చీకట్లోనే ఉండిపోయాయి. పక్కనే ఎస్.ఈ కార్యాలయం రంగురంగుల విద్యుత్ దీపాల కాంతిలో మెరిసిపోతోంది. పీ.ఆర్.యూ పరిధిలో కోట్లాది రూపాయల ప్రాజెక్టులు జరుగుతున్నాయి. అయినా అక్కడి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇక కీలకమైన వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి. బీసీ స్టడీ సర్కిల్, సహా చాలా శాఖల అధికారులు ఏమాత్రం పట్టనట్లు, రాజధానికి తాము వ్యతిరేకం అన్నట్లు వ్యవహరించడం దుమారం రేపుతోంది.





## అక్రమ కేసులో జైలులో ఉన్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పరామర్శ

**- నెల్లూరు సెంట్రల్ జైలులో మలాకత్‌లో కలిసిన వైసీపీ నాయకులు**

**- రాజకీయ కక్షతోనే అరెస్టు చేశారని విమర్శలు**



**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న ఘటన నేపథ్యంలో రాజకీయ కక్ష సాధింపుగా తనపై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని ఆరోపణల మధ్య జైలులో ఉన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిను వైసీపీ నాయకులు పరా మర్శించారు. నెల్లూరు సెంట్రల్ జైలులో మలాకత్ సమయంలో వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, కందుకూరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కలిసి ఆయనను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెప్పి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు రాజకీయ కక్షతోనే కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని ఆరోపించారు. నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని, చట్టపరంగా న్యాయం సాధిస్తామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైఎస్సార్సీపీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## బస్సు-బైక్ ఢీకొని యువకుడు మృతి...

**- మంటల్లో దగ్ధమైన కంపెనీ బస్సు**

**- బైక్ ఫ్యూయల్ ట్యాంక్ పేలడంతో మంటలు...**

**- అప్రమత్తమైన డ్రైవర్ వల్ల 38 మంది కార్మికులు సురక్షితం**





**నాయుడుపేట – సూర్య వాస్తవం :** నాయుడుపేట--వెంకటగిరి రాష్ట్ర రహదారిపై బాలాయపల్లి మండలం మేల్చూరు గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, కార్మికులను తీసుకెళ్తున్న కంపెనీ బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. బస్సులో ప్రయాణిస్తున్న 38 మంది కార్మికులు డ్రైవర్ అప్రమత్తత వల్ల సురక్షితంగా బయటపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే... మేనకూరు సెజ్‌లోని బ్రేక్స్ ఇండియా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను ఎక్కించుకుని కంపెనీ బస్సు వెంకటగిరి వైపు వెళ్తోంది. అదే సమయంలో వెంకటగిరి నుంచి అత్తివరం గ్రామానికి బైక్‌పై వెళ్తున్న అత్తివరం గ్రామానికి చెందిన ప్రసాద్ రెడ్డి మేల్చూరు సమీపానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో బస్సు బైక్‌ను ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ప్రసాద్ రెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే బైక్ ఫ్యూయల్ ట్యాంక్ పేలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు క్షణాల్లోనే బస్సుకు అంటుకోవడంతో బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. అయితే పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ వెంటనే వాహనాన్ని నిలిపివేసి, బస్సులో ఉన్న కార్మికులను త్వరితగతిన కిందకు దించడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న నాయుడుపేట అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైపోయింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానికులు పెద్ద ఎత్తున చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో మరణించిన ప్రసాద్ రెడ్డి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం నేపథ్యంలో నాయుడుపేట--వెంకటగిరి రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు.



# పార్లమెంటులో అమరావతి రాజధానికి పట్టం

## - కదిరిలో హర్షం



**కదిరి – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతిగా పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం తెలిపినందుకుగాను కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం నాయకుల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ, ద్విచక్ర వాహనాలపై భారీగా ర్యాలీ నిర్వహించారు, కదిరి పట్టణం లోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో గురువారం సాయంత్రం జరిగిన భారీ ర్యాలీగా బయలుదేరి అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద సభా కార్యక్రమాన్ని నిర్వహించారు, అంబేద్కర్ తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అమరావతి గా నిర్ణయించారని అయితే రాజధాని నిర్మాణం లో భాగంగా గడిచిన ఐదుసంవత్సరాలు రాజధాని అభివృద్ధి పనులు సజావుగా జరిగే తరుణంలో2019 ఎన్నికలు సమీపించడం తో ,జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అనూహ్య పరాజయం జరిగిందని వ్యక్తం చేశారు అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దాదాపు ఏ ఒక్క నిర్మాణం ప్రారంభోత్సవానికి కూడా నోచుకోలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు సీఎం ప్యాలెస్ కే పరిమితమయ్యారని విమర్శించారు, అంతేకాకుండా మూడు రాజధానులు పేరుతో వైకాపా ప్రభుత్వం




అమరావతి రాజధాని ని విస్మరించి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు మొండి చెయ్యి చూపించారని దుయ్యబట్టారు, ఈ అంశంపై అమరావతి లో ని రైతులు ఎన్నో ఉద్యమాలు చేసినా ఫలితం లేక పోయిందని నిరాశను వ్యక్తం చేశారు, అనంతరం 2024 ఎన్నికల్లో ప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పే విధంగా వైకాపాకు 151 స్థానాల నుండి 11 స్థానాలకు పరిమితం చేశారని పేర్కొన్నారు,అనంతరం కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షతో అమరావతి రాజధాని పనులను శరవేగంగా ముందుకు తీసుకెళుతున్నాడని ప్రశంసించారు, రానున్న రోజుల్లో సుందరమైన , అద్భుతమైన అమరావతిని రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కదిరి మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ నాయకులు కేఎస్ బహవుద్దీన్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, కృష్ణమోహన్ నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు మోపిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకురాలు అనురాధ, తెదేపా ఎస్సీ సెల్ నాయకురాలు, ప్రేమలత, సుశీల, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రఘురామకృష్ణం రాజును పదవి నుండి తొలగించాలి

## - డిమాండ్ చేస్తూ ధర్నా




**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండల కేంద్రంలో బహు జన్ సమాజ్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం శాఖ ఆధ్వ ర్యంలో మార్చి 24వ తారీఖున ఎస్సీలు క్రిస్టియన్ మతం లోకి మారితే ఎస్సీల హోదా రద్దు అవుతుంది అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరే కంగా మరియు పశ్చిమగోదా వరి జిల్లా ఉండి నియోజకవ ర్గం ఆకివీడులో రాష్ట్ర ఉప సభాపతి హోదాలో ఉంటూ మత ఘర్షణలు రెచ్చగొట్టిన రఘురామకృష్ణం రాజును పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ఈ కా ర్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లతో పాటు బీసీ సంఘాల నాయకులకు కూడా పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలు పడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరి యు రాయలసీమ జోన్ ఇం చార్జ్ గద్దల నాగభూషణం మా ట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు రాజ్యాంగంలో ఆర్టి కల్ 14,15 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమే అన్న భావన ఈ తీర్పునకు వి రుద్ధమని అలాగే ఆర్టికల్ 25 ప్రకారం భారతదేశ పౌరులు తమకు ఇష్టం వచ్చిన మతం అనుసరించవచ్చని అలాగే ప్రచారం చేసుకోవచ్చని తెలి యజేస్తుందని తెలిపారు కా బట్టి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధంగా భావిం చాల్సి వస్తుందని అభిప్రాయ పడ్డారు మరియు గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు వి జయ్ మాట్లాడుతూ క్రిస్టియన్ మతంలోకి ఓసి లు కూడా మారుతున్నారని వారికి మా త్రం ఈ డబ్ల్యు ఎస్ కింద పది పర్సెంట్ రిజర్వేషన్స్ ఎలా అ మలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఓసీలు బీసీలు క్రిస్టియన్ మతంలోకి మారిన ప్పుడు వారి కులం కూడా మా రాలి కదా అని ప్రశ్నించారు అ లాగే పాస్టర్ అసోసియేషన్ నాయకులు మ్యాథ్యూ మరి యు అనిల్ మాట్లాడుతూ ప శ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడులో క్రిస్టియన్ మాల కమ్యూనిటీ ఉన్న వీధిలోకి వెళ్లి ఉద్దేశపూ ర్వకంగా రామాలయం నిర్మి స్తానని మత ఘర్షణలో రెచ్చ గొట్టడం క్షమించరాని నేరమని రాజ్యాంగ హోదా పదవిలో ఉంటూ ఇలాంటి చిల్లర విష యాల్లో ముందు ఉండటం అతని హోదాకు తగదని ఆక్షేపించారు ఈ కార్యక్ర మంలో బహుజన్ సమాజ్ పార్టీ గుంటకల్ నియోజక వర్గం కన్వీనర్ బి వెంకట కొండయ్య బండల రామాంజ నేయులు సుధాకర్ కృష్ణా రం గయ్య రంగమ్మ ఓబులేసు పాస్టర్స్ అసోసియేషన్ నా యకులు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బసినపల్లి గ్రామంలో కూటమి నాయకులు సంబరాలు



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ వి భజన చట్టానికి సవరణ చేసే బిల్లు కు పార్లమెంటు ఆమోదం లభించిం ది. ఈ శుభ సందర్భంగా. అమరావ తికి మద్దతు పలికిన దేశ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతగా ఈ రోజు సాయంత్రం 7 గంటలకు ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మన ఇళ్ల ముందు దీపాలు వెలిగించి మ న రాజధాని అమరావతికి దీపహా రతులు ఇద్దాం మీరు వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని ఆ ఫోటోని ఏపీ థాంక్సఇండియా హ్యాష్ ట్యాగ్ తో మీ యొక్క సోషల్ మీడియా పే జీలలో షేర్ చేయండి. అమరావతి నిర్మాణంతో 175 నియోజకవర్గాల యువతకు ఉపాధి,ఉద్యోగావకా శా లు లభిస్తాయి ఇది పొరుగు రాష్ట్రా ల రాజధానులకు ధీటుగా అభివృద్ధి చెందుతుంది. ఈ చారిత్రాత్మక ఘట్టా న్ని సాకారం చేసిన గౌరవ ప్రధాని న రేంద్ర మోదీకి,సీఎం చంద్రబాబు నా యుడుకి ధన్యవాదాలు. గుత్తి మండ లం బసినపల్లి గ్రామంలో కూటమి నాయకులు సంబరాలు జరుపుకోన్నారు.

## జిగేల్ మంటున్న జెడ్పీ



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం జిగేల్ మని వెలిగిపోతోంది. అమరావతికి రాజధాని హోదా కల్పిస్తూ పార్లమెంటు లో ఆమోదం లభించిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో జెడ్పీ డిప్యూటీ సీఈఓ లక్కిరెడ్డిపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జెడ్పీని ఇలా అందంగా అలంకరించారు. నగర నడిబొడ్డున గల జెడ్పీ కార్యాలయం అందరినీ ఇట్టే ఆకర్షిస్తోంది.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** రోడ్డు సేఫ్టీ, ప్రజల భద్రత కోసం జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు."ప్రజల భద్రత పోలీసుల ప్రధాన ధ్యేయం. నేరాలను అరికట్టడం, చట్ట ఉల్లంఘనలను నిరోధించడం కోసం జిల్లాలో వాహనాల తనిఖీలు ప్రతీరోజు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో లైసెన్స్, రిజిస్ట్రేషన్... అలాగే హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలని, వాహన పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని, అలాగే అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.





# తెలుగు అబ్బాయిలపై డైరెక్టర్ మానస శర్మ ప్రశంసలు!



సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన 'రాకాస' సినిమా ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్స్‌లో దర్శకురాలు మానస శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. తెలుగు అబ్బాయిల గురించి ఆమె పాజిటివ్‌గా స్పందించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. అసలు ప్రమోషన్స్‌లో ఏం జరిగింది? ఈ సినిమా కథాకమామిషు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

తెలుగు అబ్బాయిలు చాలా మంచోళ్లు - మానస శర్మ: రీసెంట్ ప్రమోషన్స్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు మానస శర్మ చాలా కూల్‌గా సమాధానమిచ్చారు. వెబ్ సిరీస్ ప్రపంచం నుండి వెండితెరకు దర్శకురాలిగా పరిచయం అవుతున్న ఆమెను అందరూ ప్రశంసిస్తుంటే ఎలా అనిపిస్తుందని అడగ్గా.. "తెలుగు అబ్బాయిలు చాలా మంచోళ్లు.. అమ్మాయిలు ఏం చేసినా బాగా ఎంకరేజ్ చేస్తున్నారు" అంటూ వారిపై ప్రశంసలు కురిపించారు. పక్కనే ఉన్న హీరో సంగీత్ శోభన్ కూడా జోక్యం చేసుకుని, "ఆమె శ్రీకాకుళం అమ్మాయి, గోల్డ్ మెడలిస్ట్.. ఆమె టాలెంట్‌ను గుర్తించి అందరూ పాజిటివ్‌గా సపోర్ట్ చేస్తుంటే సంతోషంగానే ఉంటుంది కదా" అని తెలుగు యూత్ గొప్పతనాన్ని చాటి చెప్పారు.

హారర్, కామెడీల కలయికతో 'రాకాస': ఇక సినిమా విషయానికి వస్తే, 'రాకాస' కేవలం హారర్ సినిమా మాత్రమే కాదు. ఇందులో ఫాంటసీ మరియు కామెడీ అంశాలను కూడా దర్శకురాలు అద్భుతంగా మేళవించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఒక చిన్న ఊరిని పట్టి పీడిస్తున్న ఒక క్రూరమైన 'రాకాసి' చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అసలు ఆ రాక్షసుడు ఎక్కడి నుండి వచ్చాడు? ఊరి ప్రజలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నాడు? అనే పాయింట్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. నిహారిక కొణిదెల నిర్మించిన ఈ చిత్రం టెక్నికల్‌గా కూడా చాలా రిచ్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో హీరో సంగీత్ శోభన్ తన ప్రేయసి కోసం ఆ ఊరికి వచ్చి, అనుకోకుండా ఆ రాక్షసుడి ఉచ్చులో చిక్కుకుంటాడు. స్వతహాగా పిరికివాడైన హీరో, ఆ భయంకరమైన రాక్షసుడిని ఎలా ఎదుర్కొన్నాడు అనేది చాలా ఫన్నీగా చూపించబోతున్నారు.

ముఖ్యంగా సీనియర్ నటుడు బ్రహ్మాజీతో కలిసి సంగీత్ చేసే హంగామా సినిమాకు హైలైట్ అని తెలుస్తోంది. సంగీత్ శోభన్ మార్క్ కామెడీ టైమింగ్, బ్రహ్మాజీ హ్యూమర్ వెండితెరపై నవ్వులు పూయించడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది వేసవి

వినోదానికి సిద్ధం: వేసవి కానుకగా ఏప్రిల్ 3వ తేదీన రేపు 'రాకాస' గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ్ల మద్దతు చూస్తుంటే చాలా ముచ్చటగా ఉంది. టీజర్, ట్రైలర్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా, థియేటర్లలో ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి. హారర్‌తో పాటు కడుపుబ్బ నవ్వించే కామెడీని కోరుకునే వారికి ఈ సినిమా ఒక మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. మన శ్రీకాకుళం అమ్మాయి మానస శర్మకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుందాం

## రణబాలి ఫైట్‌సీన్ లీక్



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా జోడీగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో జరుగుతోంది. ఈ షూటింగ్ స్పాట్ నుంచి ఓ వీడియో లీకైంది. ఇది సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతుండగా, చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. 'ట్యాక్సీవాలా' తర్వాత విజరు-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది.

## 4న 'డెకాయిట్' ట్రైలర్ విడుదల

కథానాయకుడు అడివి శేష్ నటించిన 'డెకాయిట్?' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. షనీల్ డియో దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్‌కు జోడీగా మృణాల్ ఠాగూర్ నటించారు. ఈనెల 4న ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లుగా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్‌మీడియా ద్వారా ముచ్చటిస్తూ వెల్లడించారు. ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రకాష్‌రాజ్, అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం.








# సన్‌రైజర్స్ పవర్ పంచ్

**- ఈడెన్ గార్డెన్స్‌లో సిక్సర్ల మోత**

**- కోల్‌కతాపై 65పరుగుల తేడాతో హైదరాబాద్ గెలుపు**

కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధిం చింది. తొలుత ఓపెనర్లు అభిషేక్ శర్మ(48; 21బంతుల్లో 4ఫోర్లు, 4సిక్సర్లు), హెడ్(46; 21బంతుల్లో 6ఫోర్లు, 3సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు క్లాసెన్(52) అర్ధసెంచరీతో రాణించడంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 226 పరుగుల భారీస్కోర్ చేసింది. అనంతరం కోల్‌కతా నైట్‌రైడర్స్ పవర్‌ప్లే 6ఓవర్లు ముగిసేసరికి 74 పరుగులు చేసి గెలుపుపై ఆశలు రేపినా.. ఆ తర్వాత సన్‌రైజర్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 161 పరుగులకే కుప్పకూలింది. కోల్‌కతా బ్యాటర్లు రఘువంశీ(52), రింకు సింగ్(35), అలెన్(28) మాత్రమే రాణించగా.. కెప్టెన్ రహానే(8), గ్రీన్(2), అనుకుల్ రారు(2)కి తోడు లోయర్ ఆర్డర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. సన్‌రైజర్స్ బౌలర్లు ఉనాద్కట్‌కు మూడు, ఈషన్ మలింగ, నితీశ్‌కుమార్ రెడ్డికి రెండేసి వికెట్లు దక్కాయి. అంతకుముందు సన్‌రైజర్స్ పవర్ ప్లే 6 ఓవర్లు ముగిసేసరికి సన్‌రైజర్స్ జట్టు వికెట్ నష్టానికి 84పరుగులు చేయగా.. ఆ తర్వాత కోల్‌కతా ఓపెనర్లు అభిషేక్ శర్మ (21 బంతుల్లో 48; 4 ఫోర్లు, 4 సిక్సర్లు), ట్రెవిస్ హెడ్ (21 బంతుల్లో 46; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (14) అదే జోరును కొనసాగించే క్రమంలో ఔటయ్యాడు. అనికేత్ వర్మ ఒక్క పరుగుకే ఔటై నిరాశపరిచాడు. ఆ తర్వాత క్లాసెన్(52; 35బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్)కి తోడు నితీశ్ కుమార్ రెడ్డి (39) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 226పరుగులు చేసింది. కోల్‌కతా బౌలర్లు ముజరబ్బానికి నాలుగు, వైభవ్ అరోరాకు రెండు, కార్తీక్ త్యాగి, అనుకుల్ రారుకు ఒక్కో వికెట్ దక్కాయి.

అభిషేక్ సిక్సర్ల రికార్డు..సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఖాతాలో మరో భారీ చేరింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 4సిక్సర్లు బాదిన అభిషేక్.. సిక్సర్ల సెంచరీ పూర్తి చేసుకొన్నాడు. దీంతో ఎస్‌ఆర్‌హెచ్ తరఫున ఈ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. అతనికంటే ముందు డేవిడ్ వార్నర్ సన్‌రైజర్స్ తరఫున 143 సిక్సర్లు బాదాడు. ఎస్‌ఆర్‌హెచ్ తరఫున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో వార్నర్, అభిషేక్ తర్వాతి స్థానాల్లో క్లాసెన్ (89), కేన్ విలియమ్సన్ (64), ట్రవిస్ హెడ్ (50) ఉన్నారు.

స్కోర్‌బోర్డు...సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (సి)గ్రీన్ (బి)కార్తీక్ త్యాగి 46, అభిషేక్ శర్మ (సి)వరుణ్ చక్రవర్తి (బి)ముజరబ్బాని 48, ఇషాన్ కిషన్ (సి)రింకు సింగ్ (బి)ముజరబ్బాని 14, క్లాసెన్ (సి)రమణ్‌దీప్ సింగ్ (బి)ముజరబ్బాని 52, అనికేత్ వర్మ (సి)రింకు సింగ్ (బి)అనుకుల్ రారు 1, నితీశ్ కుమార్ రెడ్డి (సి)వరుణ్ చక్రవర్తి (బి)వైభవ్ అరోరా 39, సలీల్ అరోరా (బి)వైభవ్ అరోరా 0, హర్ష్ దూబె (నాటౌట్) 9, శివాంగ్ కుమార్ (సి)రహానే (బి)ముజరబ్బాని 4, అదనం 13. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 226పరుగులు)

వికెట్ల పతనం: 1/82, 2/111, 3/112, 4/118, 5/200, 6/222, 8/226బౌలింగ్: వైభవ్ అరోరా 4-0-47-2, ముజరబ్బాని 4-0-41-4, నరైన్ 4-0-39-0, వరణ్ చక్రవర్తి 2-0-31-0, కార్తీక్ త్యాగి 4-0-48-1, అనుకుల్ రారు 2-0-12-1.

## అంతర్జాతీయ క్రికెట్‌కు రాసీ వాన్ డర్ డస్సెన్ రిటైర్మెంట్




దక్షిణాఫ్రికా క్రికెటర్ రాసీ వాన్ డర్ డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. దేశం తరఫున ఆడటం తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవమని, ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన భావోద్వేగానికి గురయ్యాడు. "గర్వంతో, కృతజ్ఞతాభావంతో నేను నా అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్‌ను ప్రకటిస్తున్నాను. ప్రొటీస్ జెర్సీ ధరించడం ఒక ప్రత్యేకమైన అనుభూతి. నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన అతిపెద్ద గౌరవం. ఈ ప్రయాణం కోసం ఎన్నో త్యాగాలు చేశాను. కానీ దక్షిణాఫ్రికా తరఫున ఆడిన ప్రతీ క్షణం ఎంతో విలువైనది" అని తన ప్రకటనలో పేర్కొన్నాడు.